1
నవతెలంగాణ
నల్లగొండ
శనివారం నవంబర్ 30, 2024 www.navatelangana.com

పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ



నవతెలంగాణ-వేములపల్లి

మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీ రాజశేఖర్ రాజు శుక్రవారం సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బంది మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, అప్రమత్తంగా ఉండాలన్నారు. రిసెప్షన్ కేంద్రం, స్టేషన్ పరిసరాలను, ఆస్తులను భద్రపరిచే గదులను పరిశీలించారు. సిబ్బంది కేటాయించిన విధులు, పనితీరుపై ఆరా తీశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని, పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం వహించకుండా సత్వరమే పరిష్కరించలన్నారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్ఠమైన చర్యలు చేపట్టాలన్నారు. వీరి వెంట ఎస్సై డి వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉన్నారు.

తండ్రిని హత్యచేసిన కుమారుడు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తండ్రిని కుమారుడు హత్య చేసిన ఘటన నార్కట్‌పల్లి మండలం నెమ్మాని గ్రామంలో గురువారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెమ్మాని గ్రామానికి చెంకదిన బక్కతట్ల లింగయ్య (50) కుమారుడు బక్కతట్ల మల్లేశ్ కులాంతర వివాహం చేసుకున్నాడు. ఈ విషయంలో తరచూ తండ్రి లింగయ్య కుమారునితో ఘర్షణ పడడం, తల్లిని కొడుతూ వేధిస్తున్నాడు. అదేవిధంగా పత్తి అమ్మగా వచ్చిన డబ్బులు తనకి ఇవ్వకుండా తానే ఇష్టం వచ్చినట్టుగా వాడుకుంటున్నాడని,ఎలాగైనా తన తండ్రిని చంపాలనుకున్నాడు. తండ్రి గ్రామ శివారులోని తమ వ్యవసాయ భూమి పత్తి చేనులో ఉన్నాడు. అక్కడికి కుమారుడు వెళ్లి తండ్రి గొంతకు వైర్ తో గట్టిగా గుంజి ఊపిరాడకుండా చేసి చాంపాడు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ సందర్శించారు. మృతుని తండ్రి బక్కతట్ల రాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ కె. నాగరాజు తెలిపారు.

సన్న ధాన్యానికి రైతు ఖాతాల్లో బోనస్ జమ

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-హాలియా



ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ రూపంలో రూ. 2కోట్ల 77 లక్షలు నగదు రైతు ఖాతాల్లో జమ అయిందని డీఎస్ఓ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్లో లోని పీఏసీఎస్ కొత్తపల్లి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇప్పటి వరకు 2308 మంది రైతుల నుంచి 11,424 మెట్రిక్ టన్నుల సన్నధాన్యాన్ని కొనుగోలు చేశామని , సన్నధాన్యం కోసం 12.85 కోట్లు నగదు చెల్లించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర 2.320తో పాటు అదనంగా సన్నధాన్యం కోసం 500 బోనస్ కూడా పొందాలని కోరారు. రైతులు ఎలాంటి అపోహలకు గురికావద్దని, ప్రభుత్వం ఎంత సన్నధాన్యంమైన కొనడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటి వరకు 1,66,789 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యాన్ని 29,256 మంది రైతుల నుంచి కొనుగోలు చేశామన్నారు. ఇప్పటి వరకు రూ.340 కోట్లు రైతులకు చెల్లించినట్లు తెలిపారు. ధాన్యం విక్రయించిన రెండు, మూడు రోజుల్లోనే రైతులకు నగదు జమ అవుతుందన్నారు. సన్నధాన్యం కొనుగోలులో బస్తాకు మార్క్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున ఐకేపీ, పీఏసీఎస్ నిర్వాహకులు అప్రమత్తంగా ఉండి ముమ్మరంగా ధాన్యం కొనుగోలును నిర్వహించాలన్నారు. అదే విధంగా రైతులకు' కావాల్సిన టార్పాన్లను మార్కెటింగ్ శాఖ ద్వారా సమకూర్చాలని మార్కెట్ చైర్మెన్ 'తుమ్మలపల్లి చంద్రశేఖర్రెడ్డిని ఆదేశించారు. అంతకు ముందు నిడమనూరు మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట డీఎమ్ హరీష్ హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్రెడ్డి, జిల్లా వి. "లర్స్ గౌరవ అధ్యకులు చిట్టిపోలు యాదగిరి, సీఈవోలు సత్యం, జానయ్య, నులక వెంకట్ రెడ్డి, రైతులు తదితరులు ఉన్నారు.

ప్రెస్ క్లబ్‌కు శాశ్వత భవనం ఏర్పాటుకు కృషి చేస్తా

- శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు శాశ్వత భవనం ఏర్పాటుకు కృషి చేస్తాననిశాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జిల్లా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని ఆయన నివాసం లో కలిసారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి లను గుత్తా సుఖేందర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందుంటానని . తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు పై ప్రభుత్వం పలుమార్గాలను అన్వేషిస్తుందని.. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తగిన విధంగా న్యాయ సలహాలు తీసుకొని ముందుకు పోతుందని మండలి చైర్మెన్ తెలిపారు. జర్నలిస్టులకు ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు దోసపాటి సత్యనారాయణ, ఎం యాదగిరి, మదనాచారి, సయ్యద్, రామకృష్ణ, ఉపేందర్, మల్లేష్, కంది శ్రీనివాస్, భాస్కర్, రవీందర్ రెడ్డి, అశోక్, చాంద్, రాంప్రసాద్, బజరంగ్ ప్రసాద్, ఉయ్యాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

అహింసా మార్గంలో తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తి కేసీఆర్

- మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



అహింసా తెలంగాణ తెచ్చిన గొపప వ్యక్తి కేసీఆర్ అని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో గడియారం సెంటర్ వద్ద నిర్వహించిన దీక్షా దివాస్‌లో ఆయన మాట్లాడారు. ఉద్యమ గుర్తులని గుర్తుచేస్తూ 1996లోనే తెలంగాణ చర్చ మొదలైందని ఆరోజే కేసీఆర్ చెప్పాడు నిర్మల్ కు చెందిన సత్యనారాయణగౌడ్‌తో టీడీపీలోనే ఉన్నపుడే ఆ ఆలోచన చేశారని తెలిపారు. చంద్రబాబు అండ్ కో మీడియా దుర్మార్గపు ప్రచారం చేస్తునట్లుగా పదవీ కోసం కాదు రైతుగా తెలంగాణ కోసం ఆలోచించాడు. తెలంగాణ వ్యవసాయాన్ని ప్రపంచబ్యాంకుకు అప్పజెప్పినపుడు అంగీకరించను అని కేసీఆర్ ఆనాడే చెప్పి, బయటికి వచ్చారని తెలిపారు.మానసికంగా 8 నెలల పాటూ ఉద్యమకారులతో చర్చించి తెరాస ఏర్పాటు. నా ధ్యేయం నా స్వప్నం తెలంగాణ అని ఆ నాడే ప్రకటించారని పేర్కొన్నారు. అహింస మార్గంలో సాధిద్దామని అందర్నీ ఒప్పించారని తెలిపారు. నవంబర్ 29న కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న నినాదం తో కేసీఆర్ ఆమరణ దీక్షకు సిద్ధపడ్డారని పేర్కొన్నారు. ఆమరణదీక్షలోనూ అనేక కుట్రలు చేసినా దీక్ష విరమించలేదన్నారు. దీంతో కేంద్రం దిగిరాక తప్పలేదన్నారు.ఈ కార్యక్రమం లోజిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రవీందర్ నాయక్, గాదరికిషోర్, పైళ్ల శేఖర్ రెడ్డి, భాస్కర్ రావు, చిరుమర్తి లింగయ్య పల్లె రవి, బాలరాజు యాదవ్, శరణ్య రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



నవతెలంగాణ-నిడమనూరు

ఐకేపీ సెంటర్లో రైతులు పోసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలం లో సూరేపల్లి గ్రామంలోని ఐకెపి సెంటర్ ను ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి రైతులతో మాట్లాడారు, ఐకెపి సెంటర్ లో రైతులు ధాన్యం పోసుకొని నెలరోజులవుతున్నా కాంటాలు వేయడం లేదని, తేమ చూడడానికి కూడా సంబంధిత సిబ్బంది, ఐకెపి సెంటర్లో లేరని తెలిపారు. రైతులు రాశులు పోసుకొని కాంటాలకోసం రోజులు తరబడి ఎదురుచూస్తున్నారని, రైతులు ఐకెపి సెంటర్లో ధాన్యం పోసుకోవటానికి స్థలం సరిపోక రోడ్లవెంట ధాన్యం పోసుకుంటున్నారని, వెంటనేధాన్యం కొనుగోలుని వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షం వస్తే ధాన్యం తడిసి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసి బోనసు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కొండేటి సామంతు, కొండేటి సైదయ్య, కొండేటి వెంకటయ్య, కొండేటి నరేష్, పోలేపల్లి కోటయ్య పుష్ప, రమణపాల్గొన్నారు.

కృత్రిమ గర్భధారణతో అధిక ప్రయోజనాలు

- జేడీఏ సయ్యద్ ఆహ్మద్‌ఖాద్రి

నవతెలంగాణ-కట్టంగూర్



పశువులకు కృత్రిమ గర్భధారణ తో అధిక ప్రయోజనాలు పొందవచ్చునని పశుసంవర్ధక శాఖ జేడీఏ సయ్యద్ అహ్మద్ ఖాద్రి అన్నారు.శుక్రవారం మండలంలోని గంగాదేవిగూడెం, చెరువు అన్నారం గ్రామాలలో నిర్వహించిన గర్భకోశ వ్యాధి నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పశువులు ఎదకు వచ్చినప్పుడు కృత్రిమ గర్భధారణ చేస్తే మేలు జాతి పశువులకు జన్మనిస్తాయని దాంతో రైతులకు అధిక ప్రయోజనాలు లభిస్తాయని అన్నారు. మండల పశువైద్యాధికారి బిక్య నాయక్ మాట్లాడుతూ 50 గేదెలకు గర్భకోశ వ్యాధి నివారణ మందులు 40 దూడలకు నట్టల నివారణ టీకాలు, 200 పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చెరువుఅన్నారం మదర్ సొసైటీ చైర్మన్ నంద్యాల అనంతరెడ్డి, దెందే యాదయ్య, ఐలయ్య, వెటర్నరీ అసిస్టెంట్ స్వాతి, అటెండర్ సంజయ్, గోపాలమిత్రలు చెరుకు శ్రీనివాస్, రామకృష్ణ, కిరణ్ ,విజయలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

నవతెలంగాణ -పెద్దవూర

ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతున్నాయని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ప్రభ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఏంఈఓ తరి రాము సహకారం తో 10,000 రూపాయల ప్రభుత్వ నిధులతో తయారు చేసిన టై, బెల్టు, బ్యాడ్జి లను విద్యార్థులనకు అందజేసి మాట్లాడారు. విద్యార్థులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, చంద్రమౌళి, వెంకటరమణ, బ్యాలా, రాములు, మహేష్, శ్రీను, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం

ఎర్రజెండా తోనే సమస్యలు పరిష్కారం

2 న బహిరంగ సభ ను జయప్రదం చేయండి

విలేకరుల సమావేశంలో జూలకంటి



నవతెలంగాణ -మిర్యాలగూడ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయని ఆరోపించారు. దేశంలో మత విద్వేషాలు సృష్టించి ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలను చర్చించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) మహాసభలు నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు చేసేందుకు మహాసభలలో కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. డిసెంబర్ 2న మిర్యాలగూడలో మహాప్రదర్శన, భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు అత్యధికంగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. 3,4 తేదీల్లో స్థానిక బృందావన్ గార్డెన్లో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు పొలిట్ బ్యూరో సభ్యులు రాఘవులు హాజరవుతారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తుందని ఇప్పటివరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒకటి కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలన రెండు అడుగులు వెనక్కి ఒక అడుగు ముందుకు అనే రీతిలో ఉందని విమర్శించారు. రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, ధరణిలో సమస్యలు పరిష్కారం కాలేదని విమర్శించారు. అవగాహన లేని కారణంగా పాలన గాడి తప్పుతుందని చెప్పారు అందులో భాగంగానే ఇప్పటివరకు ఇంకా 6 మంత్రి పదవులను నియమించలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిలో ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరిచి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలోపే అన్ని సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన హామీలు అమలు పరచాలని కోరారు. వీటి అమలు కోసం భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, రవి నాయక్, రాగిరెడ్డి మంగా రెడ్డి, నాగేశ్వర్ నాయక్, రవి నాయక్, ఉన్నం వెంకటేశ్వర్లు, వేణుధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలి :జూలకంటి

డిసెంబర్ 2 న మిర్యాలగూడలో జరిగే మహా ప్రదర్శన భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఎఫ్‌సీఐ, వేర్ హౌసింగ్ కార్మికులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్మిక, రైతాంగ, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్నామని వీటికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బుకార్ మల్లేష్, నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, వేణుధర్ రెడ్డి, లాలూ, బిక్షా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సమాన పనికి సమాన వేతనమివ్వాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామలింగయ్య

నవతెలంగాణ- చండూరు

కేజీబీవీ ఉద్యోగులకు, సర్వ శిక్ష ఉద్యోగులకు(సిఆర్పి), యు ఆర్ ఎస్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రామలింగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా జరుగుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం స్థానిక కేజీబీవీ విద్యాలయంలో భోజన విరామ సమయంలో సీఆర్టీలు, పీజీ సీఆర్టీలు, యూటీఎఫ్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ, యుఆర్ఎస్ ఉపాధ్యాయ, ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అనగా మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యాలయాల్లో చిల్డ్రన్ కేర్ టేకర్ లను వెంటనే ప్రభుత్వం స్పందించి నియమించాలని అయన కోరారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు నాంపల్లి సైదులు, ఉపాధ్యక్షురాలు శ్రీమతి మమత , స్పెషల్ ఆఫీసర్మంజుల, మండల కార్యదర్శులు గిరి,సతీష్, జనిత , ఉపాధ్యాయులు సంతోష, ఎలిజబెత్, ప్రవీణ, శ్వేత , మెసెంజర్ సాయిలు, సి ఆర్ టి లు, పీజీ సి ఆర్ టి లు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



మధ్యాహ్నం భోజన నిర్వహణలో నాణ్యత తప్పనిసరి

నవతెలంగాణ-దామరచర్ల

మధ్యాహ్నం భోజనం నిర్వహణలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని , ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి , జిల్లా సహకార అధికారి ఎం పత్యా నాయక్ హెచ్చరించారు. దామరచర్ల లోని తెలంగాణ గిరిజన బాలుర గురుకుల పాఠశాల ను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల కు మధ్యాహ్న భోజనంలో అందించే ఆహార పదార్థాలను రుచి చూశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని , అపరిశుభ్రత వాతావరణ వలన విద్యార్థులు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మూత్రశాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ , ఇన్చార్జి ఉపాధ్యాయులు ప్రతిరోజు పాఠశాల నిర్వహణలో భాగంగా మధ్యాహ్న భోజనంతోపాటు మూత్రశాలను విధిగా పర్యవేక్షించి పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట డీసీఓ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 85 మంది లబ్దిదారులకు రూ. 25 లక్షలా 2 వేల విలువగల చెక్కులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి ఆరోగ్యం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక అమరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీ నరసింహ, పట్టణ అధ్యక్షులు జడల చిన్నమల్లయ్య యాదవ్ కౌన్సిలర్లు బెల్లిసత్తయ్య తెలివేరు మౌనిక శేఖర్, పాటి మాధవరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏళ్ళ చంద్రశేఖర్ యాదవ్ ,రేముడాల మధు, తహసిల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ (ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల



నవతెలంగాణ-నకిరేకల్

డిసెంబర్ 2న మిర్యాలగూడలో జరిగే సీపీఐ(ఎం) భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. శుక్రవారం పట్టణంలోని సమ్మెట వీధి, ఆఫీసర్స్ క్లబ్ ప్రాంతాలలో ఇంటింటికి సీపీఐ(ఎం) కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 2, 3, 4 తేదీలలో సిపిఎం జిల్లా మహాసభలు మిర్యాలగూడలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2 న నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.ఈ మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేసేందుకు మహాసభ వేదిక కానుందన్నారు. ప్రభుత్వాలు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా పక్కదారి పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హామీల అమలు కోసం ప్రతి ఒక్కరూ పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. బహిరంగ సభకు సిపిఐఎం పోలీస్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. బహిరంగ సభకు ప్రజల అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు, నాయకుడు సాకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, చెన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిర, గింజల లక్ష్మి, పాల్వాయి నరసింహ, ఒంటెపాక జమదగ్ని పాల్గొన్నారు.



కట్టంగూర్ : సీపీఐ(ఎం) జిల్లా 21.వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పిలుపునిచ్చారు.శుక్రవారం మండలం లోని చెరువు అన్నారం గ్రామంలోని ఆ పార్టీ కార్యాలయంలో మహాసభల, బహిరంగ సభ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం చేపట్టాల్సిన ఉద్యమాల కార్యాచరణ ఉంటుందని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాన్ని రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, గడగోజు రవీంద్ర చారి శాఖ కార్యదర్శి లు గంట వెంకన్న, గద్దపాటి సుధాకర్ కక్కిరేణి రామస్వామి, రెడ్డిమల్ల బిక్షం, నంద్యాల రాం రెడ్డి ,నంద్యాల అనంతరెడ్డి, గద్దపాటి దశరథ, ముసుకు రవీందర్ ,పొన్న సురేష్ ,చిత్తలూరు నాగరాజు, వెంకయ్య ,మల్లేష్ పాల్గొన్నారు.

క్లాక్‌టవర్ : సీపీఐ(ఎం) జిల్లా మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణ ఎగుమతి, దిగుమతి హమాలీలను , సిమెంట్ రోడ్డు లో స్వర్ణకారులను వేర్వేరుగా కలిసి కరపత్రం పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 2 3 4 తేదీలలో పట్టణంలో ఆ పార్టీ 21వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలలో మూడేండ్లుగా పార్టీ నిర్వహించిన



కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు మూడేండ్ల వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్టు తెలిపారు. 2న మిర్యాలగూడలో బహిరంగ సభ జరుగుతుందని పట్టణం నుండి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, పాక లింగయ్య, శాఖ కార్యదర్శి కన్నె కంటి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, సభ్యులు కారింగు రవి, చంద్రయ్య, వీరబాబు కన్నెకంటి ప్రసాద్, వెంకన్న కొల్లోజు శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : డిసెంబర్ 2.3 .4 తేదీలలో మిర్యాలగూడలో జరుగే సీపీఐ(ఎం) నల్గొండ 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ మండల కార్యదర్శి జటావత్ రవినాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మహాసభ పోస్టర్ ను ఆ పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడాతూ...మిర్యాలగూడ పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభలకు తిరుమలగిరి సాగర్ మండలం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన



నిలబడి పోరాటం చేసే ఏకైక పార్టీ సీపీఐ(ఎం) అని అన్నారు. ఈ కార్యక్రమంలోఆపార్టీ సీనియర్ నాయకులు వేములకొండ పుల్లయ్య, సిఐటియు మండల కార్యదర్శి షేక్ చాంద్ పాషా, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, సముద్రాల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

సేఫ్ ఇండియాపై శ్రీ చైతన్య విద్యార్థుల ర్యాలీ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



పట్టణంలోని శీ చైతన్య పాఠశాలలో ప్రతినెల స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం నిర్వహించి విద్యార్థులకు చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతున్నారు. అందులో భాగంగా ఈనెల సేఫ్ ఇండియా అనే అంశంపై స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ చూసినా ఆక్సిడెంట్స్ తో ఎంతమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. బయటకు వెళ్లిన మనిషి ఇంటికి తిరిగి వచ్చేదాకా నమ్మకం లేదన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా మనల్ని మనం రక్షించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో సేఫ్ ఇండియా పై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం, సుధాకర్, కోఆర్డినేటర్ నాగేంద్ర, డీన్ నాగమల్లేశ్వరరావు, సి బ్యాచ్ ఇంచార్జ్ మంగిరెడ్డి, ఐపీఎల్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్



నవతెలంగాణ-అర్వపల్లి

రైతులను ఇబ్బందులకు గురి చేస్తే నిర్వాహకులపై చర్యలు తప్పవని తహసీల్దార్ జె. శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం అర్వపల్లిలో ఐకెపి కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారమే కాంటలు వేయాలని చెప్పారు. ఎవరైనా కాంటల విషయంలో తప్పులు జరిగితే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కాంటాలను పరిశీలించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి పి గణేష్, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, ఏపీఎం మల్లేష్, ఏఈఓ శోభారాణి, సీసీ నగేష్, కమిటీ నిర్వాహకులు, రైతులు ఉన్నారు.

రైతులు సాయిల్ టెస్ట్ చేయించుకోవాలి



నవతెలంగాణ-చిలుకూరు

మండల వ్యాప్తంగా రైతులు తమ పంట పొలాలలో ఉన్న మట్టి నమూనాలను వ్యవసాయ కార్యాలయంలో అందించి మట్టిలో సారం టెస్టు చేయించుకోవాలని మండల ఏవో శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని బేతవోలు గ్రామంలో మట్టి నమూనాలను సేకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాలలో సారవంతంగా లేకపోవడం వలన దిగుబడి శాతం తగ్గిపోతుంది కాబట్టి మట్టి నమూనా పరీక్షలను చేయించుకోవాలని సూచించారు నమూనా ఫలితాలను బట్టి తమ పంట పొలాలకు ఏ విధంగా సారవంతమయ్యేలా నిపుణులు తెలియజేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల వ్యాప్తంగా 17 గ్రామాలలో ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈఓ చంద్రశేఖర్ రైతులు ఎగ్గడి లింగయ్య బడిస శ్రీనివాస్ అలవాల వీరయ్య బొలిశెట్టి ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.



కదం తొక్కిన ఎర్రదండు..

- భారీ ప్రదర్శన.. బహిరంగ సభ
- ఉత్తేజభరితంగా సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలు ప్రారంభం
- ప్రజల పక్షాన పోరాడేది ఎర్రజెండానే.. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-సూర్యాపేట

శ్రామిక జనం పిడికిలెత్తి ఎర్రజెండాలు చేతబట్టి శుక్రవారం జిల్లా కేంద్రంలో కదం తొక్కారు. డప్పుల దరువులు.. ఆటా పాటలలో అడుగులేస్తూ కదిలారు. ఒక్కరా ఇద్దరా వేలాది మంది కష్టజీవులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, యువకులు, కూలీలు, రైతులు భారీ ప్రదర్శనగా సాగారు. ఎర్రజెండాల రెపరెపలతో పట్టణమంతా ఎరుపెక్కింది. జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సభలో పాల్గొన్నారు. పార్టీ మహాసభలు శని, ఆదివారాల్లో జరగనున్నందున ఆహ్వాన సంఘం భారీ ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా ముస్తాబైన సుమంగలి పంక్షన్‌హాల్‌లో శని, ఆదివారం ప్రారంభ సభ, ప్రతినిధుల మహాసభల విజయవంతంగా నిర్వహించనున్నారు.

ఉత్సాహబరితంగా గాంధీ పార్కులో మహాసభలు ప్రారంభం

సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలు సందర్భంగా స్థానిక గాంధీ పార్కులో భారీ బహిరంగ సభ నిర్వహించారు. అత్యంత ఉత్సాహబరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మొదటి రోజు నిర్వహించిన భారీ ప్రదర్శనలో సీపీఐ(ఎం) శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పట్టణ వీధుల్లో ఎర్ర సైన్యం కవాతు తొక్కడంతో మంచి ప్రభావం పడింది. రెండు రోజుల పాటు జరిగే మహాసభలకు ఎంపికైన ప్రతినిధులు, పరిశీలకులు, ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. అనంతరం ప్రారంభసభ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలను ప్రారంబిస్తూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీలు మాట్లాడారు. జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిస్థితుల్ని వివరించారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులతో పాటు ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై నిర్వహించాల్సిన పోరాట కర్తవ్యాలను వారు గుర్తు చేశారు.జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో సీపీఐ(ఎం) నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలకు సంబంధించిన విషయాల్ని వివరించారు. ముఖ్యంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు,కార్మికుల హక్కుల కోసం నిర్వహించిన పోరాటాలు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, హమాలీలు, అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన, గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ వంటి కార్మికుల హక్కులు, జీతభత్యాల కోసం చేసిన పోరాటాలు, సాధించిన విషయాల గురించి నాగార్జున రెడ్డి వివరించారు.

కదంతొక్కిన ఎర్రదండు..

జిల్లా మహాసభల సందర్భంగా పట్టణంలో నిర్వహించిన భారీ ప్రదనలో వేలాది మంది సీపీఐ(ఎం) శ్రేణులు కదం తొక్కారు. ఎర్రజెండాల రెపరెపల మధ్య డప్పుల దర్వేస్తూ ఆడుతూ పాడుతూ ప్రదర్శనగా సాగారు, స్థానిక కుడకుడ రోడ్డులోని భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుండి కొత్త బస్టాండ్ మీదిగా శంకర్ విలాస్ సెంటర్, పాత వ్యవసాయ మార్కెట్, పోస్ట్ ఆఫీస్ మీదుగా గాంధీ పార్కు వరకు ప్రజా ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రజా ప్రదర్శనలో విచిత్ర వేషాలు, రైతు వేషాలు, డప్పు కళాకారుల విన్యాసం, కోలాట ప్రదర్శనలు, ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు చూపరులకు, ప్రజలకు విశేషంగా ఆకట్టుకున్నాయి. మూడవ జిల్లా మహాసభ సందర్భంగా మూడు పెద్ద జెండాలను ప్రదర్శన ముందుఉంచారు. రెండు,మూడు కిలో మీటర్ల వరకు ఎర్రదండు కవాతు తొక్కింది. ప్రదర్శనకు ముందు భాగాన జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ, మల్లు నాగార్జున రెడ్డి, నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి తదితర నాయకులు నడిచారు. సంఘటిత, అసంఘటిత రంగంలోని కార్మికులు, రైతుకూలీలు, గ్రామీణ పేదలు, వివిధ రంగాల్లో పనిచేసే కష్టజీవులు ఎర్రజెండాల్ని చేతబూని జోరుగా ప్రదర్శనలో పాల్గొన్నారు. సూర్యాపేట గడ్డపై సీపీఐఎం ఎర్రజెండా రెపరెపలతో సాగిన భారీ ప్రదర్శనను పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామానికి చెందిన పది కుటుంబాలు వివిధ పార్టీలకు రాజీనామా చేసి రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సమక్షంలో సీపీఐ(ఎం) ప్రజా సంఘాల్లో చేరారు. వారికి ఆయన జండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి పాల్గొన్నారు.









దేశంలో రూ.44 లక్షల కోట్ల బడ్జెట్ ఎవరికి ఖర్చు పెట్టారు ?

- ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు కట్టబెట్టుతున్న మోడీ
- కేంద్రంలో కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలు
- రాష్ట్రంలో కాంగ్రెస్ రైతు పండుగలు జరుపుకోవడం హాస్యాస్పదం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం దేశంలో రూ.44 లక్షల కోట్ల బడ్జెట్‌ను సంవత్సరంలో ఎక్కడ ఖర్చు పెట్టిందో సమాధానం చెప్పాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా తృతీయ మహాసభలు సందర్భంగా శుక్రవారం స్థానిక గాంధీ పార్కులో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ ఖర్చుపై బీజేపీ గుండెలపై చేయి వేసుకొని సమాధానం చెప్పగలుగుతారా అని ఆయన ప్రశ్నించారు. దేశంలో మోడీ చెప్పేది ఒకటి చేసేది మరొకటి అని విమర్శించారు. మోడీ తన10 ఏండ్ల పాలనలో నిత్యావసర వస్తువుల ధరలను అడ్డగోలుగా పెంచి పేద, మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నాడని మండిపడ్డారు. ఇదిగాక అదనంగా జీఎస్టీ పన్నులు విధిస్తూ తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు హోలోసేల్‌గా కట్టబెట్టుతు నిర్వీర్యం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంకా రైతులకు వ్యతిరేకంగా నల్లా చట్టాలు తెచ్చి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కార్మికుల 8 గంటల పని విధానాన్ని మార్చి 12 గంటల విధానం కోసం వ్యతిరేక చట్టాలు రూపొందించారని మండిపడ్డారు.కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో మోడీ ప్రభుత్వం అరాచకాలు సృష్టించుతుందని విమర్శించారు. అదేవిధంగా దేశంలో హిందూ, ముస్లిముల మధ్య ఘర్షణలు పెట్టి మత విద్వేషాలకు పాల్పడుతుందని ఆరోపించారు. ఇంకా అక్రమ కేసులు, దాడులు, హత్యలు చేయించడంతో పాటు దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. మోడీ దేశానికి ప్రధానిగా పనికి రాడని అన్నారు. దేశ వ్యాప్తంగా ఎర్ర జెండా ఉద్యమాలు అవసరం అని అభిప్రాయ పడ్డారు. ఇందుకు గాను హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు ఐక్యంగా కమ్యూనిస్టుల పోరాటాలకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో రైతు పండుగ జరుపుకోవడం హాస్యాస్పదం..

ఎన్నో మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రైతు పండుగ జరుపుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఒకవైపు అతివృష్టి, అనావృష్టితో రైతులు ఇబ్బందులు పడుతున్నా.. నష్ట పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతుల రుణమాఫీ పూర్తి గా అమలు చేయక పోవడంతో పాటు భీమా పథకం, పెట్టుబడులు ఇవ్వక పోవడం, హామీలు నేర్చకుండా రైతు పండుగలు జరుపుకోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు పూర్తి స్థాయిలో అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. ఒక రకంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు అడుగులు వెనక్కి ఒక అడుగు ముందుకు అన్నట్టుగా పాలన సాగుతోందని ఎద్దేవా చేశారు. వాగ్దానాలు అమలు కాకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని లోపాలను సరి చేసుకోకపోతే గత బీఆర్‌యస్ ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ కు పట్టుతుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది బీజేపీ యంపీలు తెలంగాణ కు నిధులు తీసుకొని రావడంలో విఫలం చెందాయని పేర్కొన్నారు. అదేవిధంగా బి.ఆర్.యస్ ప్రతిపక్ష పాత్ర పోషించకుండా ప్రభుత్వాన్ని ఎలా పడగొట్టాలనే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజా పోరాటాల బాంబులతో ఎర్ర జెండా సన్నద్ధం అవుతుందని స్పష్టం చేశారు.

బీజేపీ ప్రభుత్వంలో ప్రజలపై ధరల భారం.. మహిళలకు రక్షణ కరువు



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవ తెలంగాణ-సూర్యాపేట

దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలపై ధరల భారం పడుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. పార్టీజిల్లా 3వ మహాసభల సందర్భంగా శుక్రవారం స్థానిక గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆమె మాట్లాడారు. దేశంలో మహిళలకు రక్షణ కరువైందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు మహిళలు పట్ట పగలు కూడా నడిచే పరిస్థితి లేదన్నారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, లైంగిక దాడులు, వేధింపులను నివారించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సరైన తిండి లేక మహిళలు రక్తహీనతతో బాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరల మూలంగా పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజల మీద ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా విద్య, వైద్యం ప్రజలకు ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్నా.. నేటికీ ఇచ్చిన అన్ని వాగ్దానాలు అమలు చేయలేదన్నారు. రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12,000, మహిళలకు రూ.2500, పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల సహాయం వంటి హామీలు నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. హామీల అమలుకు బలమైన పోరాటాలు నిర్మిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు ప్రజా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు.

సరిహద్దు వెంట నిఘా పటిష్టంగా ఉంచాలి

- చింతలపాలెం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-చింతలపాలెం

రాష్ట్ర సరిహద్దు వెంట పోలీసు నిఘా పటిష్టంగా ఉంచాలని ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ అన్నారు. పోలీస్ స్టేషన్‌ల తనిఖీల్లో భాగంగా శుక్రవారం చింటలపాలెం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి మాట్లాడారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని, కేసులు పెండింగ్ ఉండకుండా కోర్టు విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని, బాగా పని చేసే సిబ్బందికి ఎల్లప్పుడూ పొత్సహం ఉంటుందని, విధులపై సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. సిబ్బంది యూనిఫాం, పరేడ్ ను పరిశీలించి, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ పరిసరాలు, కేసుల్లో సీజ్ చేసిన వాహనాల శ్రేణిని తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. మండలం కృష్ణనది పరివాహక, ఆంధ్రా రాష్ట్ర సరిహద్దు ఎక్కువగా ఉన్నది, సరిహద్దు వెంట నిఘా పటిష్టంగా ఉంచాలన్నారు. సాంకేతికను సద్వినియాగం చేసుకుని, జట్టుగా పని చేయాలని కోరినారు. సరిహద్దు వెంట గ్రామాల్లో పెట్రోలింగ్ పెంచాలని, డయల్ 100 కాల్స్ పై సిబ్బంది వేగంగా స్పందించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పని చేయాలని అన్నారు. సైబర్ నేరాలు జరగకుండా ప్రజలు సైబర్ మోసాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలని కోరారు. సిబ్బంది బాధ్యతగా పని చేయాలి, బాగా పని చేసే సిబ్బందికి రీవార్డ్స్, ప్రోత్సాహకాలు ఉంటాయని తెలిపినారు. విధులు నిర్వహణ తోపాటు ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పులిచింతల ప్రాజెక్ట్ ను పరిశీలించారు, ప్రాజెక్ట్ భద్రత సమీక్షించారు. సరిహద్దుల్లో వాహనాల తనిఖీలు క్షుణ్ణంగా చేయాలని సూచించారు. ఈ సమావేశం నందు డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సిఐ రజిత రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, ఎస్సై అంతి రెడ్డి, డిసిఆర్బి ఎస్సై యాకూబ్, సిసి సందీప్, డిసిఆర్బి ఏఎస్సై అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

డీఈఓపై సీఎం కార్యాలయంలో ఫిర్యాదు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ కుమార్ జర్నలిస్టులపై అనుచితంగా వ్యవహరించిన తీరుపై ఆదాబ్ హైదరాబాద్ జిల్లా ప్రతినిధి శిగ సురేష్ శుక్రవారం సీఎం కార్యాలయం, తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బి.వెంకటేశం, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అధికారి ఈవి నరసింహ రెడ్డిలకు ఫిర్యాదు చేశాడు. అనుమతులు లేకుండా ముగ్గురు ఉపాధ్యాయులు దేశం దాటి వెళ్లారనే వార్త కథనాలను నవంబర్ 25వ తేదీన పత్రికలలో ప్రచురించడం జరిగింది. ఉపాధ్యాయులు దేశం దాటి వెళ్లిన విషయంపై, పలువురు జర్నలిస్టులు 26వ తేదీ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి వెళ్లి డిఇఓ అశోక్ కుమార్‌ను కలిసి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించారు. జర్నలిస్టులపై అకారణంగా మాటల దాడి చేసి, జర్నలిస్టు వృత్తినే కించపరచినట్టు మాట్లాడిన తీరుపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి కె. అశోక్ కుమార్ విలేకరులను కించపరుస్తూ మాట్లాడడం బాధాకరమన్నారు. జిల్లాలోని అధికారులను సమాచారం కోరితే సహకరిస్తున్నారని, డీఈఓ మాత్రం తన అహంకార దోరణితో జర్నలిస్టును చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. సమాచారం కోరిన జర్నలిస్టులకు సరైన సమాధానం ఇవ్వకుండా తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అధికారులు స్పందించి జిల్లా విద్యాశాఖ అధికారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

'డ్రమ్ సీడర్‌తో రైతులకు మేలు'



నవతెలంగాణ-గరిడేపల్లి

వరి పంటలో నాట్లు వేసే విధానంలో డ్రమ్ సీడర్ను ఉపయోగించి నాటు వేసినట్లయితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు తెలిపారు. మండల కేంద్రంలో డ్రమ్ సీడర్‌ను ఉపయోగించి నాటు వేసే విధానాన్ని శుక్రవారం రైతులకు వివరించారు. ఈ సందర్భంగా డ్రం సీడర్ ఉపయోగంపై రైతులకు అవగాహన కల్పించారు. డ్రంసీడర్‌ను ఉపయోగించినట్లయితే కూలీల సంఖ్యను తగ్గించుకోవచ్చని అంతేకాకుండా తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతంలో నాట్లు వేయవచ్చని తెలిపారు. దీంతో నాటు వేసే సమయంలో గింజలు దగ్గరగా ఉండకుండా సమానంగా ఉండే విధంగా వేసే అవకాశము ఉంటుందన్నారు. డ్రమ్ సీడర్‌లో 8 నుంచి 10 కేజీల విత్తనాలను వేయాలన్నారు. డ్రం సీడర్‌ను ఉపయోగించడం ద్వారా ఏడు నుంచి పది రోజుల్లో త్వరితగతిన పరిపక్వం చెందుతుందన్నారు. దీని ద్వారా మొక్క మొక్కకు అంతరం సమానంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు భావనా రెడ్డి, హర్షశ్రీ, అలేఖ్య అక్షయ, అలియాభేగం, వర్షా రెడ్డి, రైతులు వెంకట్ రెడ్డి నాగయ్య సంజయ్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై కళాకారులు విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రజా పాలన విజయోత్సవలలో భాగంగా మండలంలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం కళాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరం నుండి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కళాకారులు కళాప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని బక్కమంతులగూడెం, చౌటపల్లి గ్రామాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్ర్యమంలో ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, కార్యదర్శిలు,సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ వేముల శ్రవణ్,గంట బిక్షపతి, నాగలక్ష్మి, రాములు, ప్రియాంక ప్రియదర్శిని, ఇందిరా పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) బహిరంగసభ వాల్ రైటింగ్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో డిసెంబర్ 15న నిర్వహించనున్న సీపీఐ(ఎం) బహిరంగసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు శుక్రవారం మండలవ్యాప్తంగా ముమ్మరంగా వాల్‌రైటింగ్‌తో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆ పార్టీ జిల్లా మూడో మహాసభలు ఉద్యమాల పురిటిగడ్డ కందాల రంగారెడ్డి పోరాటాల నిలయం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎస్ఎం.రెడ్డి గార్డెన్స్‌లో డిసెంబర్ 15,16,17వ తేదీల్లో నిర్వహిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహా, మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, మండలకార్యదర్శివర్గ సభ్యులు రాగీరు కృష్ణయ్య, ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్, భిక్షపతి పాల్గొన్నారు.



ఇక్కుర్తి చెరువులోకి నీరు వదలాలని వినతి

నవతెలంగాణ-మోటకొండూర్



మండలంలోని దిలావర్పూర్ గ్రామ చెరువు అలుగు పోస్తుండడంతో అక్కడి నుండి ఇక్కుర్తి గ్రామ చెరువులోకి నీరు వదలాలని కోరుతూ గ్రామ స్తులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు శుక్రవారం వారి నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే డీఈతో మాట్లాడి నీళ్లను ఇక్కుర్తి చెరువులోకి వదలాలని ఆదేశాలు జారీ చేశారు.వినతిపత్రం అంద జేసిన వారిలో మండల మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ,గ్రామశాఖ అధ్యక్షుడు మల్కయ్య, పరుశరాములు, ఏసయ్య అబ్బులు, భిక్షపతి, సిద్దులు, వెంక టయ్యనర్సింహులు, నరేష్,గ్రామస్తులు నమిలేస్వామి, అంజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

డిసెంబర్ ఒకటిన వికలాంగ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

డిసెంబర్ ఒకటవ తేదీన హైదరాబాదులోని గాంధీభవన్ సమీపంలో ప్రకాశంహాల్లో నిర్వహించే వికలాంగ ఉద్యోగుల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి డిఫరెంట్లీ ఎబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం బాలస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సమావేశంలో వికలాంగ ఉద్యోగుల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు.సమావేశానికి తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య హాజరవుతున్నారని తెలిపారు.జిల్లాలోని వికలాంగ ఉద్యోగ,ఉపాధ్యాయులందరూ హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజాపాలనలో రైతుల సంక్షేమానికి పెద్దపీట

- **మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేఖాబాబురావు**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి రైతులకు మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కనుకుంట్ల రేఖ బాబురావ్ అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తుందన్నారు. భువనగిరి నియోజక వర్గంలోని అన్ని గ్రామాలలో, పట్టణాలలో అభివృద్ధి సంక్షేమ



పథకాలు అమలును ప్రజలకు వివరించాలన్నారు. అక్కాచెల్లెళ్లకు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ప్రతి ఇంట్లో గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు.గత పదేండ్లలో ధర 1200 రూపాయలు అయ్యిందని, ప్రజాపాలన ప్రభుత్వం రూ.500 గ్యాస్ సిలిండర్ ఇస్తుందని తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేసిందన్నారు.మిగిలిన వాళ్లకు డిసెంబర్‌లో తప్పకుండా రుణమాఫీ అవుతుందని తెలిపారు. మహిళాసంఘాలను ప్రోత్సహించి మహిళలకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు.

ఏడాదిలోపే కాంగ్రెస్‌పై ప్రజల అసంతృప్తి

నవతెలంగాణ-రాజపేట

ఎన్నికల హామీలు నెరవేర్చకుండా, ప్రజల సమస్యలు పరిష్కరించకుండాఒక్క రూపాయి కూడా అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో రాజపేట మండలంలో ఏడాది పాలన గడవకముందే అధికార కాంగ్రెస్‌పై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు.శుక్రవారం రాజపేట మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు.ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అనంతరం అన్ని గ్రామాల నుండి పార్టీ శ్రేణులు, ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భువనగిరిలో జరిగే దీక్షా దివస్‌కు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో రాజపేట మండల సెక్రెటరీ జనరల్ సందిలా భాస్కర్‌గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకల జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అభ్యర్థులదే విజయం

నవతెలంగాణ-రాజపేట

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాజపేట మండలంలో కాంగ్రెస్ అభ్యర్థులే ఘన విజయం సాధిస్తారని మండల నాయకులు మేడిశెట్టి సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.సీఎం రేవంత్‌రెడ్డి అందిస్తున్న పథకాలు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వల్ల ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు.ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కడతారని జోస్యం చెప్పారు.

డిప్యూటేషన్‌పై భువనగిరికి బదిలీ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం నెమిల పీహెచ్‌సీ సబ్‌సెంటర్‌లో పనిచేస్తున్న ఎంపీహెచ్ఏ (ఫిమేల్) సి.శారద ఇటీవల జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భువనగిరి దగ్గరగా ఉన్న ప్లేస్‌కు డిప్యూటేషన్ కొరకు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఆమె వినతి మేరకు పరిపాలన సౌలభ్యం కోసం వారిని భువనగిరి యూపీహెచ్‌సీకి డిప్యూటేషన్‌పై బదిలీ చేశారు.

వృద్ధాశ్రమంలో బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ

నవతెలంగాణ-మోటకొండూర్

అనాథ వృద్ధులకు బ్రెడ్‌ప్యాకెట్లు చందేపల్లి గ్రామవాసి సుదగాని మనోజ్‌గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా బ్రెడ్ ప్యాకెట్లు రాయగిరిలోని సహృదయ వృద్ధ అనాథాశ్రమంలో బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసి పుట్టిన రోజు వేడుకలు అక్కడే జరుపుకున్నారు.ఈ వేడుకల్లో తల్లిదండ్రులు శైలజ నవీన్‌గౌడ్,వెంకటేష్, లావణ్య, రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివాస్ ఉద్యమస్ఫూర్తితో పని చేయాలి

- **తెలంగాణ వచ్చుడో.... కేసీఆర్ సచ్చుడో... నినాదంతోనే తెలంగాణ వచ్చింది**
- **దీక్షా దివాస్ ఇన్‌చార్జి,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి**

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

2009 నవంబర్ 29న కేసీఆర్ చేపట్టి ఆమరణ నిరాహార దీక్షతోనే తెలంగాణ వచుడో..కేసీఆర్ సచ్చుడో అన్న నినాదంతోనే తెలంగాణ ఉద్యమ ఉవ్వెత్తున ఎగిసి , తెలంగాణ రాష్ట్రం సహకారం అయిందని దీక్షా దివాస్ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దీక్షాదివాస్ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లాకేంద్రంలో బాబు జగ్జీవన్‌రావు విగ్రహం వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ నవంబర్ 29 2009 సంవత్సరంలో చేపట్టిన దీక్ష స్ఫూర్తితో, తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన ఉద్యమ స్ఫూర్తితో పని చేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు పనిచేసి బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ 33 జిల్లాలలో తెలంగాణ రాష్ట్రం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ఆమరణ



దీక్ష ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సంకల్పంతోనే ఈ దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇద్దరి కుట్రలను , కుతంత్రాలను ఎండగడుతూ తెలంగాణ పోరాటాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడం కోసం కేసీఆర్ 2009 నవంబర్ 29న దీక్షను ప్రారంభించి తెలంగాణను సాధించారని తెలిపారు.మాజీ ఎమ్మెల్యేపైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సకలజనుల సమ్మె, అహింసామార్గంతో తెలంగాణ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహోన్నత వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్‌అన్నారు.బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో 10 సంవత్సరాల నుండి టికెట్‌తో గెలిచి, పార్టీ మారిన వారు... బోసిడికేలన్నారు.నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు మాజీ సీఎం కేసీఆర్ మండిపట్టుతో డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేశారన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమ నాయకులను పార్టీ విస్మరించడంతోనే పార్టీ ఓడిపోవడం జరిగిందని పొరపాటులను సరిదిద్దుకుంటున్నట్లు తెలిపారు.అంతకుముందు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి,మాజీ జెడ్పీటీసీలు సుబ్బూరు బీరు మల్లయ్య, తోటకూర అనురాధ, రాష్ట్ర నాయకులు కొలుపుల అమరేందర్, పార్టీ పట్టణ, మండలఅధ్యక్షులు ఏవి కిరణ్‌కుమార్, జనగాం పాండు, నాయకులు గాదె నరేందర్‌రెడ్డి, యాకూబ్‌రెడ్డి,నోముల శ్రీనివాస్‌రెడ్డి ,శంకర్, నిరంజన్,గాడి నర్సింహ, మహేందర్, పాపట్ల నరహరి, 17 మండలాల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో సిబ్బంది కొరతను పరిష్కరిస్తా

- **గడువు ముగిసిన ఇంజక్షన్లను గుర్తించిన ప్రభుత్వవిప్**

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ప్రభుత్వాస్పత్రిలో సిబ్బంది కొరతని పరిష్కరిస్తానని, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్‌ను గురువారం రాత్రి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన వైద్యులతో మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌కు వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.హాస్పిటల్‌లో సిబ్బంది కొరత ఉందని ఎమ్మెల్యే దృష్టికి డ్యూటీలో నర్సులు తీసుకు వెళ్లారు. ఎక్స్ రే నిర్వాహకులు లేకపోవడం వలన హాస్పిటల్‌కు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి, ఎక్స్ రే నిర్వాహకుని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఆకస్మిక తనిఖీలో భాగంగా గడువు ముగిసిన ఇంజక్షన్లు లభ్యమయ్యాయి.ఎమర్జెన్సీ ప్లేస్‌లో గడువు ముగిసిన ఇంజక్షన్లు పెట్టడం ఏంటని వాటిని ఎప్పటికప్పుడు పరిశీలించి గడువు



ముగిసిన మందులను తొలగించాలన్నారు.ఆ తర్వాత వైద్యం తీసుకుంటున్న రోగులను మంద లించి, వారి ఆరోగ్య పరిస్థితులను, డాక్టర్లు వైద్యాన్ని ఏరకంగా అందిస్తున్నారు ..ఆస్పత్రిలో అందిస్తున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.

ఆలేరుకు జలకళ రావడం సంతోషంగా ఉంది

- **ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య**

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గానికి గోదావరి నీళ్లతో జలకళ రావడం సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.శుక్రవారం గోదావరి నీళ్లతో నిడిన తోపుగాని చెరువు వద్ద ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొద్దిరోజులుగా చేస్తున్న జలయజ్ఞంలో



భాగంగా ఆలేర్ నియోజక వర్గంలో సొంత నిధులతో ఓటీలు,డీపీల నిర్మాణం చేశామన్నారు.దీంతో ఇప్పటికే 60 చెరువులను నింపామని వివరించారు యాదగిరిగుట్ట పట్టణంలోని తోపుగాని చెరువు నిండి అలుగుపారడంతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా హేమేందర్‌గౌడ్, కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణి భరత్‌గౌడ్,ముక్కెర్లమల్లేష్, కో ఆప్షన్ సభ్యులు పేరబోయినపెంటయ్య, కాంగ్రెస్ నాయకులు బందారపు భిక్షపతి,గుండ్లపల్లి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్లకు వంట చేసే విధానంపై శిక్షణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్‌లోని విద్యార్థులకు, గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు అందించే ఆహారంపై శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతురావు మాట్లాడుతూ జిల్లాలోనే మొదటిసారిగా పైలెట్ ప్రాజెక్టుగా గురుకుల పాఠశాలల, హాస్టల్లలోని వార్డెన్లకు, వంట చేసే సిబ్బంది, సహాయ సిబ్బందికి చాగంటి ఆంజనేయులు, వివేక్ (ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ)ట్రైనిస్ ద్వారా వంట చేసే విధానము, శుచిశుభ్రత, విద్యార్థులకు శుభ్రమైన ఆరోగ్య కరమైన ఆహారం అందించే విధానముపై ఫుడ్ సేఫ్టీ ఫాస్ట్ ట్రాక్ ట్రైనింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్‌లోని విద్యార్థులకు గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు అందించే ఆహారం శుభ్రమైనదిగా, ఆరోగ్యకరమైనదిగా ఉండాలని ఈ విషయాలలో ఎవరైనా అలసత్వం వహించిన చర్యలు తప్పవని తెలిపారు. ట్రైనీస్ చెప్పే విషయాలను శ్రద్ధగా విని పాటించాలని తెలిపారు.ఈ సందర్భంగా ట్రైనీసు మాట్లాడుతూ వంట చేయడానికి సేకరించే కూరగాయలు, ఆకుకూరలు,నూనె, పిండి, పప్పులు, మొదలైన ఆరపదార్థాలు శుభ్రమైనవిగా ఆరోగ్యకరమైనవిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు ఉండేటట్లు చూసుకోవాలని ఎక్స్‌పైరీ డేట్లు చూసుకోవాలని, నాణ్యతా లోపం లేకుండా చూసుకోవాలని, వంటచేసే సామగ్రిని శుభ్రంగా కడగాలని, తాగడానికి అందించే నీరు శుభ్రమైనదిగా ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. ఎప్పటికప్పుడు



క్లోరినేషన్ కూడా చెక్ చేస్తూ ఉండాలని వంటగది, భోజనశాల కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, ఈగలు,దోమలు,ఎలుకలు బొద్దింకలు వంటిఏ కీటకాలు లేకుండా జాగ్రత్తగా ఉంచుకోవాలని, కూరగాయలకు గాలి వెలుతురు తాకేటట్లు ఉండాలని కుళ్ళిన కూరగాయలు,ఆకుకూరలు వాడకూడదని వంట చేసే సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు . కాళ్లకు గోర్లు, చేతులకు గోర్లు ఉండకూడదని వంట వండేటప్పుడు, వడ్డించేటప్పు డు తప్పకుండా చేతులు సబ్బు తో శుభ్రపరుచుకోవాలని వంటగదిలో ఉన్నప్పుడు తలకు వస్త్రము (టోపి) ధరించాలని చేతులకు గ్లౌజులు వేసుకోవాలని ఎప్పటికప్పుడు రోజు శుభ్రంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జ్యోతిర్మయి, ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుమన్‌కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతి పాల్గొన్నారు.

పాము కాటుతో బాలుడు మృతి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఇంట్లో నిద్రిస్తున్న బాలుడు పాముకరిచి మృతి చెందిన సంఘటన యాదగిరిగుట్ట మండలం మహబూబ్‌పేటలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గాజుల సిద్దులు కుమారుడు మనీష్ (16) గురువారం రాత్రి భోజనం చేసిన తరువాత ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాము కరిచింది.మనీష్ తల్లిదండ్రులు విషయం తెలుసుకొని డాక్టర్ వద్దకు తీసుకెళ్లారు.అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతి చెందిన బాలుడు భువనగిరి కృషి ఐటీఐలో మొదటి సంవత్సరం చదువు తున్నాడు.బాలుని మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

విద్యార్థులతో మధ్యాహ్నభోజనం చేసిన జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లేపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జెడ్పీ సీఈవో ఎస్.శోభారాణి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భోజనం బాగుందని, ప్రతిరోజు నాణ్యమైన ఆహారపదార్థాలను విద్యార్థులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ విజయేందర్, ఎంపీఓ దినాకర్, పంచాయతీ కార్యదర్శి పద్మారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయించిన జిల్లా నాయకులు శ్యామ్‌గౌడ్

నవతెలంగాణ-బీబీనగర్



మండలంలోని రాఘవాపురం గ్రామంలోని చెరువు ఆయకట్టు కింద ఉన్న ప్రధాన కాలువ నీటి ద్వారా సాగుబడి చేసుకునే రైతులకు తమ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్‌కు గ్రామ రైతులు తెలపడంతో తక్షణమే స్పందించి రెండు కిలోమీటర్ల మేర రోడ్డు మరమ్మతులను సుమారు రూ.50 వేలతో చేయించారు. దీంతో గ్రామస్తులు, రైతులు హర్షం వ్యక్తపరుస్తూ అడిగిన వెంటనే మరమ్మతులు చేపించిన శ్యామ్‌గౌడ్‌కు అభినందనలు తెలిపారు. ఆయన వెంట రైతులు బండారు బాలయ్యగౌడ్, దొంతిరెడ్డి పెంటరెడ్డి, పబ్బతి బాలయ్య, గ్రామస్తులు అంబటి చంద్రయ్య, న్యాలపట్ల పాండు, పొట్టోళ్ల అశోక్, సిద్దగోని శ్రీకాంత్‌గౌడ్ ఉన్నారు.

అనారోగ్యంతో జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మథకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సల్వాది వెంకటేష్ తండ్రి శంకరయ్య ఫిర్యాదు మేరకు తండ్రి సల్వాది శంకరయ్య(65).కులం:ఎస్సీ మాల, వ్యవసాయం చేస్తున్నాడు.5 నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నాడు.ఈ క్రమంలో శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మృతుని కుమారుడు వెంకటేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతుల పండుగగా వ్యవసాయ ప్రదర్శన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వం వ్యవసాయ శాఖ ప్రతిష్టాత్మకంగా 28,29 మరియు 30 తేదీలలో రైతుల పండగను మన పండుగ, తెలంగాణ పండుగగా వ్యవసాయ ప్రదర్శనల ద్వారా మహబూబనగర్ జిల్లాలోని అమిస్తాపూర్‌లో నిర్వహించ బడుతుందని మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు.30న ఆలేరు నుండి ఉదయం 6గంటలకు, బస్టాండ్ నుండి బస్సు బయల్దేరుతుందన్నారు. ఆసక్తి గల రైతులు ఉచితంగా బస్సులో అమిస్తాపూర్ మహబూబ్ నగర్‌లో జరిగే వ్యవసాయ ప్రదర్శన శాలను సందర్శించవచ్చని చెప్పారు.కొలనుపాక రైతువేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా ప్రజా ప్రతినిధులు రైతులతో వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తారని తెలిపారు.

ఘనంగా ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి, ఆలేరు పట్టణం లోని బైపాస్ రోడ్డు వద్ద ఆస్థాన, హజరత్,సయ్యద్, అహ్మద్, బది యుద్దిను,పిరు కుత్బుల్ జిందాషా ,మదర్ సాహెబ్ ఉర్సుఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ హాజరయ్యారు. గంధం ఊరేగింపుగా కాటమయ్యనగర్‌లోని మదర్, బీజాని మధుకుమార్ ఇంటి నుండి రామసముద్రం బైపాస్ రోడ్‌లో దర్గా వరకు డప్పుచప్పుల మధ్య ఊరేగింపుగా, మతపెద్దలతో కలిసి తీసుకువెళ్లారు. తేదీ 30 శనివారం రోజున సాయంత్రం 4:30 గంటలకు దంబాల్, 6 గంటలకు కవాలి కార్యక్రమం నిర్వహించ బడుతుం దన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీ ఆదివారం దర్గా వద్ద దీపారాధన,చిరాక నిర్వహించబడుతుందని, మధ్యాహ్నం రెండు గంటలకు జికార్ ప్రార్థన ఉంటుందన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

డిసెంబర్ 15,16,17వ తేదీలలో చౌటుప్పల్‌లో జరిగే సీపీఐ(ఎం) మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్‌చారి కోరారు. శుక్రవారం మండలంలోని శేరిగూడ గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ



సభ్యులు కర్నాల భిక్షం, శాఖ కార్యదర్శి గుంటోజు సుదర్శన్ చారి,కర్తల సత్తయ్య,ఎలిమినేటి బసవరెడ్డి, బండారుమల్లారెడ్డి, యాదిరెడ్డి, దోనూరు బుచ్చిరెడ్డి, బద్దం మల్లారెడ్డి,సింగం నర్సింహ, వెలిమినేటి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శన

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి వి. మాధవిలత రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలోని వసతులను పరీక్షించి, ఆశ్రమం నిర్వాహకులకు వసతుల లేమిపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎంఏ.మజీద్, న్యాయ సహాయన్యాయవాదులు మొగులయ్య, స్వామి, సత్తయ్య వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు.

రైతు వేదికలలో సీఎం వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నవంబర్ 30 తేదీన రైతు పండగ సందర్భం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి మాట్లాడనున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సోదరులు అందరూ తమ తమ రైతు వేదికల నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్

సీపీఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు నల్లగొండలో నిర్వహించనున్న ఆ పార్టీ బహిరంగసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సమా వేశంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, పగిళ్ల మోహన్‌రెడ్డి, కొండూరు వెంకటేశ్, అంజ య్య, పాండు, రాములు, నర్సింహా, సుధాకర్, బుచ్చయ్య, పాపయ్య, కౌసల్య పాల్గొన్నారు.

చేనేత వస్త్రాల తయారీపై అవగాహన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో శుక్రవారం సిల్క్‌నగర్, క్రాంతి నగర్ కాలనీలలోని చేనేత కళాకారులు తయారు చేస్తున్న చీరలపై, మైనార్టీ రెసిడెన్షియల్ విద్యార్థు లకు, మైనార్టీ పాఠశాల ఉపాధ్యా యులు కాటన్, సిల్క్, దారాలపైన అవగాహన కల్పించారు. చీరలు ఎలా నేస్తారో, రంగులు ఎలా అదుతారనే విషయాన్ని చేనేత కార్మికులు వివరించారు.ఈ కార్యక్ర మంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మోటకొండూరు

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకొచ్చింది.మండలంలోని ముత్తిరెడ్డిగూడెం రోడ్డు వద్ద గురువారం రాత్రి 8 గంటలకు ఆత్మకూరు మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన ముత్యాల కృష్ణ తన తల్లి ముత్యాల బాలమ్మను బీబీనగర్ ఎయిమ్స్‌లో ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వస్తుండగా ముత్తిరెడిగూడెం గ్రామానికి చేరుకోగా అటుగా వెళ్తున్న ట్రాక్టర్ అకస్మాత్తు గా బ్రేకులు వేయడం తో బైక్ డీ కొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రున్ని చికిత్స కోసం భువనగిరి ఏరియాస్పత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స కోసం సికింద్రాబాద్ యశోద హాస్పటల్స్ తరలించారు.శుక్రవారం రోజు మృతి చెందాడు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పాఠశాల విద్యార్థులకు ల్యాబ్ పరికరాలు అందజేత

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని బోయినపల్లి, తిమ్మాపూర్ పాఠశాలల్లో స్ట్రీట్ కాస్ St Annμs అను స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనల తయారీ కోసం గ్యాస్ సిలిండర్ స్టౌ అందజేశారు.అనంతరం తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు ల్యాబ్ పరికరాలు అందజేశారు.ఈ సందర్భంగా స్ట్రీట్‌కాస్ సంస్థ వారికి పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువకులు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీహరినాయక్, రామునాయక్, సైనిక్‌కుమార్,స్ట్రీట్‌కాస్ St Annμs ప్రెసిడెంట్ సమియ, అమృత నబీష, నెహ్రూ, ఫాతిమా, అమూల్య, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వికలాంగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-పలిగొండ రూరల్

మండలంలోని టేకులసోమారంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాధవి లత సందర్శించి వికలాంగులకు ఆశ్రమంలో కల్పించే వసతులను పరిశీలించి వసతులను మెరుగుపర్చడానికి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు.అనంతరం వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.డీ అబ్దుల్ మజీద్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నకిరేకంటి మొగులయ్య, నోముల స్వామి, అడ్వకేట్ దంతూరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | నవంబర్ 30, 2024 | www.navatelangana.com

నాణ్యమైన భోజనం అందించాలి



నవతెలంగాణ-మునగాల

విద్యార్థులకు నాణ్యమైన భోజ నం అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసు కోవాలని బీఆర్ ఎస్ మునగాల పట్టణ అధ్యక్షులు వుడుం కృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థా నిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థు లకు అందిస్తున్న మధ్యాహ్నాన భోజనాన్ని పరిశీలించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యా సంస్థల్లో విద్యా ర్థులకు అందించే భోజనం విషతు ల్యం కావటం బాధాకరమన్నారు అనేక మంది విద్యార్థులు అనారో గ్యాల పాలవుతున్న ప్రభుత్వం పై ట్టించుకోపోవడం శోచనీయమ న్నారు.నాణ్యతతో కూడిన సన్న బియాన్ని మధ్యాహ్నాం పథకం కో సం విద్యార్థులకు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మునగాల బీఆర్ఎస్ పార్టీ నాయ కులు ఎల్పి రామయ్య చీకటి శీ ను,నవీన్ రెడ్డి, వసంత కుమార్, లక్ష్మయ్య,పాల్గొన్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 14 ఫుట్‌బాల్ బాల బాలికల ఎంపికలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం వాడి నల్లగొండ జిల్లా స్థాయి అండర్ 14 ఫుట్బాల్ బాలబాలికల ఎంపికలు నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రీడాకారులు 180 మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథి ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల ఫిజికల్‌గా, మెంటల్‌గా, సోషల్‌గా, ఎమోషనల్‌గా అన్ని అభివృద్ధి చెందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాల నిర్వాహకులు బెజ్జం బాలకృష్ణ, గడసంతుల మధుసూదన్, ఎంఈఓ లక్ష్మీ, డి.మంజుల, పూల నాగయ్య, మాదాను జోసెఫ్, తునికి చంద్రశేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

- పౌరసరఫరాల శాఖ మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-నేరేడుచర్ల

నిరంతరం హుజూర్నగర్ నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయమని రాష్ట్ర పౌరసరఫరాల & నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం 11 కోట్లతో అమృత్ పథకం ద్వారా మున్సిపాలిటీకి మంచినీటి సరఫరా పథకం శంకుస్థాపన, 26 కోట్ల రూపాయలతో నేరేడుచర్ల నుంచి దుపహాడ్ డబల్ రోడ్డు నిర్మాణం, 20 కోట్ల రూపాయలతో మండలంలోని వివిధ గ్రామాల బీటీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్లలను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. 11 నెలల్లో పది రెట్లు అభివృద్ధి చేసి చూపించామని, బడుగు, బలహీన, వర్గాల,అగ్రవర్ణాల పెద పిల్లల కోసం మంచి క్వాలిటీ విద్యను అందించడమే తమ లక్షమని, ప్రపంచ స్థాయి విద్యని అందించాలని ఉద్దేశంతో గడ్డిపల్లి గ్రామంలో 25 ఎకరాల్లో 300 కోట్లతో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలను మంజూరు చేయించి పనులు మొదలు పెట్టామన్నారు. హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్‌లో అదనపు గదులు నిర్మించామని, సిటీ స్కాన్ మిషన్ మంజూరు చేయించామన్నారు. భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో 66 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండిందన్నారు. రైతు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. కొత్తగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతు న్నామన్నారు. ఈ రబీ పంటకు రైతు భరోసా, ఇవ్వబోతున్నామని, రుణమాఫీ కింద ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు 18,000 కోట్ల రూపాయలు రుణ మాఫీ చేశామని, 15 రోజుల్లో 2700 కోట్లు రూపాయిలు మిగత రుణ మాఫీ చేస్తామని, బీసీలకు సామాజిక న్యాయం అందించేందుకు కులగనన చేస్తున్నామని, సమగ్ర కుటుంబ సర్వే 90శాతం పూర్తయిందని, సుప్రీంకోర్టు తీర్పు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ చేస్తున్నామని, మూసి ప్రక్షాళన చేస్తుంటే ప్రతిపక్షాలు అక్కసుతో ఈర్షతో మాట్లాడుతున్నాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక ఈ ప్రతిపక్షాలు పసలేని ఆరోపణ చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు,మండల పట్టణ అధ్యక్షులు కోణతం చిన వెంకట్ రెడ్డి,నూకల సందీప్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్ నూకల సుగుణమ్మ జితేందర్ రెడ్డి,నాగయ్య, భాష, లలిత, నాగవేణి,కాంగ్రెస్ నాయకులు, కృష్ణమూర్తి, మోతీలాల్, గోపాల్ నాయక్,రమేష్ బాబు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లి నుండి గుండ్లపహాడ్ వరకు రూ.30 కోట్లతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులకు శంకుస్థాపన

పాలకీడు: మండలంలో రూ.30 కోట్లతో గరిడేపల్లి నుండి గుండ్లపహాడ్ వరకు నిర్మిస్తున్న డబల్ రోడ్డు పనులకు అలింగాపురం గ్రామంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు పసలేని విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. జనవరి, ఫిబ్రవరి నెలలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని, పార్టీ కేడర్ సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు, మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, సీనియర్ నాయకులు మోతిలాల్ నాయక్, జితేందర్ రెడ్డి లతోపాటు స్థానిక పార్టీ నాయకులు తీగల శేశిరెడ్డి, రాఘవరెడ్డి, అందే రామకృష్ణ, అందే రాజీవ్, నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయ నరసింహారావు, నర్సిరెడ్డి, మునగాల భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు మీసాల ఉపేందర్, నీమా నాయక్, బూచిపల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శ డిగ్రీ కళాశాలగా రూపొందిస్తా

హుజూర్‌నగర్ టౌన్: హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని డిగ్రీ కళాశాలను ఆదర్శ డిగ్రీ కళాశాలగా రూపొందిస్తామని మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన డిగ్రీ జూనియర్ కళాశాలలను సందర్శించి కళాశాలల మౌలిక వసతుల ఏర్పాటుపై సమీక్షించి మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు అయిన ఈ డిగ్రీ కళాశాల గడిచిన పదేళ్ళ కాలంలో నిర్లక్ష్యనికి గురైందన్నారు. డిగ్రీ కళాశాలతో పాటు జూనియర్ కళాశాలకు కొత్త భవనాలు నిర్మించడంతో పాటు అదనపు తరగతి గదులు,ప్రాక్టికల్ ల్యాబ్ సౌకర్యం, మరుగుదొడ్లు నిర్మిస్తామని ఆయన వెల్లడించారు.అందుకు సంబంధించిన అంచనాలు అన్నీ పూర్తి అయ్యాయని త్వరలో మంజూరు చేయించి పనులు మొదలు పెడతామని ప్రకటించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనా రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ కే. సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

చావు అంచుల వరకు పోరాడింది కేసీఆరే

- దీక్షా దీవస్ కార్యక్రమంలో మాజీమంత్రి జగదీష్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం చావు చివరి అంచుల వరకు పోరాడి సాదించింది కేసీఆరే అని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక బతుకమ్మ ఘాట్ వద్ద నిర్వహించిన దీక్షా దీవస్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. చెరిపేస్తే చేరిగేది కాదు కేసీఆర్ చరిత్ర అని పేర్కొన్నారు. కేసీఆర్, బిఆర్‌యస్ పుట్టిందే తెలంగాణ అభివృద్ధి కోసమన్నారు. కుట్రలు కుతంత్రాలు ఛేదించి ప్రజాస్వామ్య పద్దతుల్లో తెలంగాణ సాధించిండన్నారు. తెలంగాణ సాధించిన తర్వాత కూడా చంద్రబాబు ఎన్నో ఎత్తులు, జిత్తులు వేసిండని విమర్శించారు. అన్నింటినీ కేసీఆర్ తిప్పికొట్టి తరిమికొట్టిండన్నారు. అంతా పదవుల కోసం పెదవులు ముసుకుని ఆంధ్ర లాబీయింగ్‌లో వాళ్లంతా బెండ్ అయ్యారని విమర్శించారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదన్నారు. మోసపూరిత హామీలతో అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి స్వార్ధ రాజకీయాల కోసం రాష్ట్రాన్ని ఆగం చేస్తుండని విమర్శించారు. పాలన చేతకాక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుండని విమర్శించారు. మళ్ళీ కేసీఆరే రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని పేర్కొన్నారు. యావత్ తెలంగాణ సమాజానికి కేసీఆరే సరైన నాయకుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ ఇన్‌చార్జి జెడ్పీ మాజీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిషోర్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహ రెడ్డి, వై.వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, మాజీ జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపికా యుగేందర్ రావు, వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, ఉప్పల ఆనంద్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, లవకుశ, పుట్ట కిషోర్, యుగేందర్ రావు, గండూరి కృపాకర్, నెమ్మది భిక్షం, సుంకరి రమేష్,తాహెర్, జీడీ భిక్షం, సయ్యద్ సలీమ్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని మలుపు తిప్పి, స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకమైన రోజు దీక్షా దివస్ అని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం దీక్షా దీవస్ సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, కెసిఆర్ చిత్రపటానికి మండల పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి మాట్లాడారు. కేసీఆర్ నామస్మరణ లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మీటింగ్ జరపడం లేదని, రేవంత్ రెడ్డి ప్రతి సభలో కెసిఆర్ స్మరణనే చేయడం తప్ప ఆయన ఏమి చేస్తాడో చెప్పడం లేదని విమర్శించారు.దీక్షా దివస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి వచ్చిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,తునికి సాయిలు, గోపగాని శ్రీనివాస్,ఉప్పుల నాగమల్లు,వెంకన్న,శ్రీహరి వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డయాలసిస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం



నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని రామన్నపేట ప్రభుతాస్పత్రిలో ఆరోగ్య శ్రీ ఏజెన్సీ పర్య వేక్షణలో ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రాన్ని కిడ్నీ బాధితులు సద్వి నియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. శు క్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 85 మందికి, కల్యాణలక్ష్మీ కింద నలుగురికి మంజూరైన 23 లక్షల రూపాయల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామన్నపేట మండల పరిసర గ్రామాల కిడ్నీ బాధితుల సౌకర్యార్థం రాష్ట్ర డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు.గతంలో ఈ సౌకర్యం లేక దూరప్రాంతాలకు వెళ్లి అనేక వ్యయప్రయాసాలకు గురయ్యే వారన్నారు. ఆ ఇబ్బందులు ఉండకూడదని రేవంత్‌రెడ్డి ఆశీస్సులతో డయా లసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో భూక్యా యాకుబ్‌నాయక్, డీసీహెచ్ఎస్ డాక్టర్ చిన్ననాయక్, ఆస్పత్రి సూప రింటెండెంట్ డాక్టర్ వీరన్న, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు పున్న జగన్మోహన్, పున్న రమేష్, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్, ఏం డి రేహాన్, మాడురి జ్యోతిరామచంద్రరావు, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, నాయకులు తాటిపాముల శేఖర్‌గౌడ్, రామిణి రమేష్, జేల్లా వెంకటేష్, ఎండి.అక్రమ్, గొలుసుల ప్రసాద్, కూనూరు సాయికుమార్ గౌడ్, పల్లపు రాములు, నల్ల వెంకటరెడ్డి, బత్తుల నవీన్‌కుమార్, కొమ్ము శేఖర్, బొక్క పురుషోత్తంరెడ్డి, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాలికలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ



నవతెలంగాణ-భువనగిరి

రోటరీ క్లబ్ తరపున ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికలకు విద్యను ప్రోత్సహించే నిమిత్తం ఈ సైకిల్ పంపిణీ చేశారు. భువనగిరి రోటరీ అధ్యక్షులు హరిప్రియ నర్సింహారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి కూచిపట్ల సత్యనారాయణరెడ్డి, కలెక్టర్ హనుమంతరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను ప్రోత్సహించే నిమిత్తం మీరు పాఠశాలలకు సకాలంలో వెళ్లడానికి ఎంతో ఔదార్యంతో బోనగిరి రోటరీ క్లబ్ మీకు సైకిల్ అందిస్తుందన్నారు. దాని సద్వి ని చేసుకొని బాగా చదువుకొని వారి పేరు నిలబెట్టాలని కోరారు. సమీప భవిష్యత్‌లో ఒక గ్రామీణ పాఠశాలలను దత్తత తీసుకోవాలని దాని పేరు నేనే సూచిస్తానన్నారు. టీడీజీ శరత్ బాబు మాట్లాడుతూ ఏదైనా ప్రాజెక్టు చేపడితే నేను సహకరించి అది అమలు చేస్తానని చెప్పారు. కార్యకమములో డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్‌బాబు, సైకిలు దాత జూలూరు కృష్ణమూర్తి, డిప్యూటీ గవర్నర్ ఎస్ నరసింహయాదవ్, ,అసిస్టెంట్ గవర్నర్ వెంకట్‌రెడ్డి, కోశాధికారి ఇటికాల దేవేంద్రాచారి, శెట్టి బాలయ్య యాదవ్ కాలేజీ ప్రిన్సిపాల్ పాపిరెడ్డి, మాజీ అధ్యక్షులు పడమటి జగన్మోహన్‌రెడ్డి, పి.లింగారెడ్డి, చెన్న లక్ష్మణ్, రొటీరియల్ అశోక్‌గౌడ్, 50 మంది బాలికలకు పది పాఠశాలల్లో ఈ సైకిళ్లను అందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కాలేజీ లెక్చరర్లు పాల్గొన్నారు.

డిసెంబర్ 15న చౌటుప్పల్‌లో సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-మోత్కూర్

డిసెంబర్ 15న చౌటుప్పల్ లో జరిగే సిపిఐ (ఎం) జిల్లా బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మోత్కూర్ మున్సిపల కేంద్రంలోని సుందరయ్య కాలనీలో బహిరంగసభ కరపత్రం స్థానిక నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా క్రూడ్‌ఆయిల్ ధరలు 105 డాలర్లకు ఒక బేరల్ ఉన్నప్పుడు రూ.55కు అందుబాటులో ఉన్న లీటర్ పెట్రోల్ నేడు 72 డాలర్లు ఒక బెరేల్ ఉండగా లీటర్ పెట్రోల్ రూ.109 ఉన్నదన్నారు. ఇది బీజేపీ ప్రజావ్యతిరేక పాలనకు ఇది నిదర్శనమన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ప్రజల నిత్యావసర ధరలను పెంచుతూ ప్రజలను కష్టాల పాలుచేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, నాయకులు యండి తహేరా, తాటి సావిత్రమ్మ, మమత, నాగమ్మ, అనసూర్య, భవాని తదితరులు పాల్గొన్నారు

నేడు ప్రభుత్వ పాఠశాలలు బంద్

- విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్,
- పీడీఎస్‌యూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ హాస్టల్స్ గురుకులాలలో వరుస ఫుడ్‌పాయిజన్ ఘటనలపై ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ నేడు జరిగే రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలలు బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రిలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే వామపక్ష విద్యార్థి సంఘాలు, రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. నారాయణ పేట జిల్లాలో ఘటన జరిగిన వెంటనే డిఇఓ ను సస్పెండ్ చేసి వనపర్తి డింఓగా నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అతనిపై కఠిన చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. మధ్యాహ్న భోజనానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నిధులు సరిపోవడం లేదన్నారు. జీసిసిపై విచారణ జరిపించాలని కోరారు. నేటి బంద్ కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపు నిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, పిడిఎస్‌యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, విష్ణు పాల్గొన్నారు.

డ్రయినేజీ లేకుండానే రోడ్డు నిర్మాణం

- మురుగునీరు, వర్షపు నీరు ఇండ్లలోకి వస్తాయని స్థానికులు ఆందోళన
- వర్షపు నీరు నిలిస్తే త్వరగా పాడవనున్న రోడ్లు



నవతెలంగాణ-మునగాల

మండలం కేంద్రంలో డ్రయినేజి నిర్మాణం లేకుండానే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మునగాల నుంచి గణపవరం వరకు ఆర్అండ్‌బి రోడ్డు విస్తరణ డాంబర్ రోడ్డు పనులు జరుగుతున్నాయి. మండల కేంద్రం సీసీ రోడ్డు వేసేందుకు రెండు రోజుల క్రితం పనులను ప్రారంభించారు. ఈ రోడ్డు వెంట కొంత దూరం అసలు డ్రయినేజీ లేదు. కొంత భాగం డ్రైనేజీ మొత్తం పూడి పోయింది. మురుగు కాల్వలు మచ్చుకైనా కనిపించటం లేదు. డ్రైనేజీలు ఏర్పాటు చేయ కుండా రోడ్డు నిర్మాణం చేపడితే ప్రయోజనం ఎముంటుందని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఒక ప్రధాన రహదారి పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆ రోపిస్తున్నారు. సరైన ప్లాను పద్దతి లేకుండా ఇష్టానుసారంగా రోడ్డు వేస్తే మూన్నాళ్ళ ముచ్చటేనని తెలుపుతున్నారు. డ్రైనేజీ లేక పోతే వర్షపు నీరు ఇళ్ళలోని మురుగు నీరు మొత్తం రోడ్డు పైనే నిలుస్తుందని పలువురు అంటున్నారు. రోడ్డు పల్లం ప్రాంతంలో వుండటంతో గ్రామంలోని వరద నీరు మొత్తం ఈ రోడ్డుపై నిలుస్తుంది. దీంతో అనతి కాలంలోనే సిసి రోడ్డు మొత్తం ధ్వంసం అయ్యే ప్రమాదం వుందని గ్రామస్తులు ఆందోళ వ్యక్తం చేస్తున్నారు. మురుగు కాల్వలు లేని కారణంగానే గతంలో వున్న పాత రోడ్డు అధ్వాన్నంగా తయారైందనే విషయం అందరికీ తెల్సిందే. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారికి చాలా కాలం తర్వాత మోక్షం లభించింది. కోట్ల రూపాయలు వెచ్చించి ఇలా తూతూ మంత్రంగా రోడ్డు నిర్మాణం చేపట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. డ్రైనేజీలను ఏర్పాటు చేసిన అనంతరమే సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

సీపీస్, యూపీఎస్‌ను ఒప్పుకోం

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి



నవతెలంగాణ-క్లాక్‌టవర్

సీపీఎస్, యూపీఎస్‌ను ఒప్పుకోమని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీణివాసచారి అన్నారు. సీపీఎస్‌ను విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, ఎన్ఈపీ 2020 ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎస్‌టీఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నాలో ఆయన మాట్లాడారు. పాత పెన్షన్ ను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.. దేశం నలు మూలల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ మహాధర్నాకు ఎస్టిఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు హరికృష్ణ అధ్యక్షత వహించగా, రాజ్యసభ సభ్యుడు శివదాసన్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ఎన్ఈపి ప్రజల కోసం లేదని కార్పొరేట్ల కోసం మాత్రమే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి, నాగమణి, శ్రీనివాసరెడ్డి, చిన్న వెంకన్న, కె విజయలక్ష్మి డి వెంకట్ రెడ్డి, అమరయ్య, ప్రతాపరెడ్డి, జ్యోతి, స్వాతి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గిరి ప్రదక్షిణ

- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

భక్తుల కొంగుబంగారం కొలిచే తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనర సింహస్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా శుక్రవారం ఆలయం చుట్టూ గిరిప్రదక్షిణ వైభవంగా కొనసాగింది. ఈ కా ర్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని వైకుంఠ ద్వారం నుంచి ప్రారంభమైన గిరిప్రదిక్షణ కొండ చుట్టూ రెండున్నర కిలోమీటర్లు సాగింది. అంతకుముందు దీపాలను వెలిగించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేకపూజలు నిర్వహించారు, వైకుంఠద్వారం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి, ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాస్కర్ రావు అనువంశిక ధర్మ కర్త నర్సింహమూర్తితో పాటు, రాష్ట్రం నుండి ఆలేరు నియోజకవర్గం నుండి స్థానిక భక్తులు పాల్గొన్నారు.

శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవాలయంలో పూజలు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయస్వామి దేవాల యంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ పార్వతీ పరమేశ్వరస్వామి ఐదో వార్షిక కల్యా ణోత్సవం నిర్వ హించారు. గణపతి పూజ, స్వస్తి వచనం, ధ్వజారోహణం, రుద్రహోమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యకమంలో దేవాలయకమిటీ అధ్యక్షులు గోశిక నర్సింహ, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, గోశిక భావనారుషి, వనం హరికృష్ణ, సుంచు రాజు, గోశిక పూర్ణచందర్, పురుషోత్తం, లలిత, శ్రీలత, రామకృష్ణ, రఘునాథ్, ధనుంజయ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎస్‌పీఆర్ విద్యార్థులు

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



నల్లగొండ జిల్లా కేంద్ర ంలో డైట్ కళాశాలలో గురు వారం నిర్వహించిన చెకు ముకి సైన్స్ సం బరాల్లో పట్టణానికి చెందిన ఎస్‌పీఆర్ పాఠశాల విద్యా ర్థులు జిల్లా స్థాయి పరీక్షలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కొనుగంటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. తమ పాఠశాలకు చెందిన జె.కృతిక, కె.శివమాన్విత్‌రెడ్డి, జి.స్నేహలు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను శుక్రవారం ఆయన అభినందించారు. డిసెంబర్ 14, 15, 16 తేదీల్లో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఇన్‌చార్జి జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు జి.ఉమాకర్‌రెడ్డి, ఎన్ అయ్యన్న, పాఠశాల సిబ్బంది అభినందించారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల కేంద్రంలోని ఎంపీడీఓకార్యాలయంలో మండ లానికి చెందిన 118 మంది లబ్ధి దారులకు ముఖ్యమంత్రి సహ యనిధి కింద మంజూరైన రూ.34 లక్షలా 20 వేల చెక్కులను శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహా సభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

చౌటుప్పల్ పట్టణంలో డిసెంబర్ 15,16,17వ తేదీలలో సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలు నిర్వహిస్తున్నామని, మహాసభలను ప్రజలందరూ ఆదరించి విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ కోరారు. మండలంలోని శర్బనాపురం గ్రామంలో మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ సీపీఐఎం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ మాట్లాడుతూ, ఇంటింటికీ సీపీఐ ఎం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి, సమ స్యలను అధికారుల దృష్టికి తీసుకుపోయి, పరిష్కరించేటట్లు పనిచ ేస్తున్నామన్నారు. గ్రామాలలో వీధి లైట్స్, పరిసరాల పరిశు భ్రత, కుక్కలు, కోతుల బెడదతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్న, ప్రత్యేక అధికా రుల పాలనలో పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఈ కార్యక్ర మంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య మాజీ సర్పంచ్ సైదాపురం నర్సయ్య, శాఖ కార్యదర్శి కారే రాజు, బుగ్గ ఎర్రయ్య, సూదగాని మల్లేష్, గడ్డమీది యాదగిరి, అంగడి యాదగిరి, రాంచర్ల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

మల్లయ్య ఆశయాలను సాధిస్తాం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

సీపీఐ(ఎం)సీనియర్ నాయకులు నోముల మల్లయ్య ఆశయాలు సాధిస్తామని ఆ పార్టీ సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు అన్నారు.మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మల్లయ్య ఆరోగ్యంతో అకాలంగా మృతి చెందారు.ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు.మృతుని కుటుంబానికి సిపిఐ(ఎం) గ్రామ శాఖ తరపున ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియచేశారు. కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పుట్టపాక గ్రామ కార్యదర్శి పిట్ట రాములు, మండల కమిటీ సభ్యులు శివశెట్టి లాలయ్యా, మాజీ సర్పంచ్ పిట్ట చంద్రయ్య,శాఖ కార్యదర్శిలు దొంతగోని శంకరయ్య, పంకర్ల యాదయ్య, మాజీ వార్డు మెంబర్ కొత్త శ్రీకాంత్, దొంతగోని అమరేందర్, గాజుల అంజయ్య, ఎస్ఎంసీ మాజీ చైర్మెన్ పిట్ట గలయ్య, జోకు రామచంద్రం, నడికుడి నర్సింహా, చెరుకు వెంకటేష్, కర్నాటి రామచంద్రం, కర్నాటి యాదయ్య, బోయిని మల్లేష్, దాసరి యాదవరెడ్డి, నోముల లింగాస్వామి, సుక్క రవి పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండల కేంద్రానికి చెందిన దొమ్మాటి అనూష, కే మల్లమ్మ, దొమ్మాటి సాయిలు కు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారు ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు జిట్టగోని యాదయ్య, పందుల భాస్కర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పాల్వాయి జితేందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ పందుల నరసింహ, మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్, కె సాగర్, మునుగోటి సాయి, పాలకూరి మహేష్, యాస రాణి దినేష్ , దుబ్బ ప్రభాకర్ , పందుల లక్ష్మణ్ , రేవెల్లి సైదులు , రాంబాబు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | నవంబర్ 30, 2024 | www.navatelangana.com

కార్తీక వన భోజనాలతో స్నేహాలు బలపడతాయి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

కార్తీక వన భోజనాలతో స్నేహాలు బలపడతాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్ర వారం 12 వ వార్డ్ కౌన్సిలర్ బబ్బూరి మౌనిక శ్రీధర్ గౌడ్ నిర్వహించిన కార్తీక వన భోజనాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పవిత్ర మైన కార్తీక మాసంలో కుటుంబ సమేతంగా పండుగ వాతావారణం లో అన్నదానం



లాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ ,నాయకులు గడ్డమీది మాధవులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేశం, సీపీఐ నాయకులు కళ్లెం కృష్ణ,పేరబోయిన పెంటయ్య పేరబోయిన మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిని సందర్శించిన ఎన్జీవోల బృందం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

భూదానోద్యమానికి, పట్టు చీరలకు ప్రసిద్ధిగాంచిన పోచంపల్లికి శుక్రవారం ఇంగ్లాండ్ దేశానికి చెందిన 6 ఎన్జీవోల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా స్థానిక టూరిజం కేంద్రాన్ని సందర్శించి, కేంద్రంలో చేనేతకార్మికులు చేనేతవస్త్రాన్ని నేయడాన్ని పరిశీలించారు. కేంద్రంలో చేనేతదృశ్య మాలికలను, వస్త్రాలను, తిలకించారు. చేనేత వస్త్రాలను చూసి ఆకర్షితులయ్యారు. కార్మికుల పనితనాన్ని కొనియాడారు. అనంతరం కేంద్రం పక్కనే గల వినోబా ఆశ్రమాన్ని సందర్శించి ఆశ్రమంలో గల భూదానోద్యమనాటి దృశ్యమాలికలను తిలకించారు.



విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవడంలో ముందుండాలి

- అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-మోత్కూర్

విద్యార్థులు మంచిని చెడును గుర్తించాలని మంచి లక్షణాలను అలవర్చుకోవాలని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు మంచిగా చదువుకొని తల్లిదండ్రుల దగ్గర మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.పాఠశాలలోమధ్యాహ్న భోజనం ముద్దలు ముద్దులుగా లేకుంటా చూడాలని మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అధికారులను ఆదేశించారు అనంతరం గోదాంను తనిఖీ చేశారు.అతి త్వరలో ధరణి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. మోత్కూర్ తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసి



రికార్డ్స్ రూమ్ మెయింటనెన్స్ సరిగా లేకపోవడంతో సిబ్బందిని మందలించారు.ధరణి రిజిస్ట్రేషన్లు, మీసేవా సర్టిఫికేట్ల జారీపై అడిగి కొన్ని సర్టిఫికేట్లు పెండింగ్ లో ఎందుకు పెట్టారని, వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆఫీసర్లు తాము చేస్తున్న డ్యూటీకి సంబంధించి అడిషనల్ కలెక్టర్ కొన్ని వివరాలు అడగ్గా చెప్పలేక ఆఫీసర్లు తెల్లమొహం వేశారు.సర్టిఫికెట్ల జారీకి ప్రజలను రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వెంటనే జారీ చేయాలని, అలా తిప్పుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధరణిలో 2వేల సమస్యలు విచారణ దశలో ఉన్నాయని, వారం రోజుల్లో వాటన్నింటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. జిల్లాలో 372 ధాన్యం కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు లక్షా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నామని, అందులో 2వేల టన్నుల సన్న ధాన్యం కొన్నామని, బోనస్ కూడా రైతులకు చెల్లిస్తున్నట్లు చెప్పారు. రేషన్ దుకాణాలను రేషన్ పంపిణీ సమయంలో తహసీల్దార్, ఆర్ఐలు తనిఖీ చేయాలని, త్వరలో రేషన్ దుకాణాల తనిఖీకి స్పెషల్ టీంలు పంపిస్తామన్నారు. ఆయన వెంట తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీవో బాలాజీ, ఎంఈవో గోపాల్‌రెడ్డి ఉన్నారు.

సీపీఐ(ఎం) బహిరంగ సభకు తరలిన ఎర్ర సైన్యం

నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) జిల్లా మహాసభల సందర్భంగా సూర్యాపేటలో నిర్వహించే భారీ బహిరంగ సభకు శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు తరలి వెళ్ళారు. గ్రామాల నుంచి ట్రాక్టర్లు, ఆటోలు, సుమోలు, బైక్ పై భారీ సంఖ్యలో చేరుకున్నారు. డప్పు వాయి ద్యాలు, కోలాటలతో ఎర్ర జెండా చేత బట్టి ప్రజా వ్యతిరేక విధానా లను ఎండగట్టారు. బహిరంగ సభకు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, నాయకులు చందా చంద్రయ్య, షేక్ సైదా, జూలకంటి కొండారెడ్డి, ఐద్వా రాష్ట్ర



తిరుమలగిరిలో..



నూతనకల్‌లో...

నాయకురాలు జూ లకంటి విజయలక్ష్మి, స్వరాజ్యం, స్టాలిన్ రెడ్డి, సభను విజయవంతం చేసేందుకు సమీకరణలు చేపట్టారు.

నూతనకల్: జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) భారీ బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల సీపీఐ(ఎం) నాయకులు, అభిమానులు వేలాదిగా శుక్రవారం తరలి వెళ్లారు ఈ సందర్భంగా మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు తరలి వెళ్లిన వారిలో మండల నాయకులు అంజపెల్లి లక్ష్మయ్య కూసు సైదులు బత్తుల తిరుమలేష్ గజ్జల్ల కృష్ణారెడ్డి తొట్ల లింగయ్య తదితరులు ఉన్నారు.

తిరుమలగిరి: సూర్యాపేట జిల్లాలో నిర్వహిస్తున్న సిపిఎం మహాసభల బహిరంగ సభకు శుక్రవారం తిరుమలగిరి మండలం



మునగాలలో..

నుండి సిపిఎం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, నాయకులు కడెం లింగయ్య, కదారి లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి, వనం సోమయ్య, చిత్తలూరు సోమయ్య, బందెల అబ్రహం, పోతరాజు వెంకటయ్య, పోరెల్ల సోమయ్య, పులిమామిడి బిక్షం దాదాపుగా వందమంది సిపిఎం నాయకులు కార్యకర్తలు మహాసభలకు తరలి వెళ్లారు.

చింతలపాలెం: మండల కేంద్రం నుండి సూర్యాపేటలో జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధికంగా బయలు దేరారని మండల ప్రధాన కార్యదర్శి కందుల సుందరమౌలేస్వర రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి జే పుల్లయ్య, మండల నాయకులు షేక్ జానీ, షేక్ మస్తాన్, ఎమ్ వీరబాబు, దాసు బ్రహ్మం, జే వెంకటేశ్వర్లు, రామయ్య, షేక్ మబ్బుల్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్

నవతెలంగాణ-నాంపల్లి

రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటీ శంకర్ అన్నారు. శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యంతో నాసీరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు. గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్న వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని అన్నారు. ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్త నేడు తలపెట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయాలని విద్యార్థులకు పాఠశాలల, యజమాన్యాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నవదీప్, ఎస్ఎఫ్ఐ మోడల్ స్కూల్ అధ్యక్ష కార్యదర్శులు విశ్వతేజ నాయక్, కుమారస్వామి, జైపాల్, నితిన్, మల్లికార్జున్, రంజిత్ రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లిలో...

క్లాక్‌టవర్ : విద్యార్థుల ప్రాణాలు పోతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అధికారులు పట్టించు కోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటీ శంకర్ అన్నారు నల్గొండ పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదన్నారు . ఈనెల సెప్టెంబర్ 30న జరిగే రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నవదీప్, కిరణ్ అంజి వెంకట్ మున్నా స్పందన రాధిక పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్ : విద్యార్థుల ప్రాణాలు పోతున్నా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. ఈనెల 30న జరిగే రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి న్యూమన్, దామరచర్ల, మిర్యాలగూడ, వేములపల్లి మండల కార్యదర్శిలు వీరన్న, మణినాయక్, సంపత్, గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న, సిపాయి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే బందును విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయాక కార్యదర్శి కట్ట లింగస్వామి కోరారు . శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో నాయనమైన భోజనం అందించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకానికి అధిక నిధులు కేటాయించి నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. బందుకు మండల విద్యాధికారులు,ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు , విద్యార్థులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పరుసగొని లింగస్వామి, , మాజీ నాయకులు పగిళ్ల మధు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) భారీ బహిరంగ సభకు విజయవంతం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

డిసెంబర్ 2న మిర్యాలగూడలో నిర్వహించే 21వ సీపీఐ(ఎం) జిల్లా మహాసభ సందర్భంగా నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రైతుల పెట్టుబడి సహాయంగా అందించే రైతు భరోసా మూడు దఫాలుగా అందించకుండా



కాలయాపన చేయడంతో రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల వద్ద తెచ్చి అప్పుల పాలై అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ ప్రభుత్వం రబి సాగు కు పెట్టుబడి సాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు . ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేయడం దారుణమని అన్నారు. రుణం కోసం ఎదురుచూస్తున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే రైతు ఖాతాలో రుణమాఫీ డబ్బులను జమ చేయాలని కోరారు. పంట నమ్ముకునేందుకు వచ్చిన రైతులను తేమశాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రశ్నించారు..? వరి, పత్తి పంటను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చిన రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు యాస రాణి శ్రీను, యాట యాదయ్య, వఝమూడి హనుమయ్య, కొంక రాజయ్య, ఎట్టయ్య, పగడాల కాంతయ్య, పగిళ్ల మధు, కట్ట లింగస్వామి, పి లింగస్వామి తదితరులు ఉన్నారు.

బాలుర వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలకేంద్రంలో వెనకబడిన తరగతుల బాలుర (మహాత్మా జ్యోతిరావు పూలే) వసతిగృహాన్ని గురువారం రాత్రి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆకస్మికతనిఖీ చేశారు.తనిఖీలో హాస్టల్‌ను క్షేత్రస్థాయిలో సందర్శించారు.విద్యార్థులతో మాట్లాడి వారికున్న సమస్యలు తెలుకున్నారు.హాస్టల్‌లోని తరగతి గదులు,కిచెన్, వాష్‌రూములు,నీటి సౌకర్యం, బియ్యం, ఆహారం, కూరగాయలు, పండ్లు పరిశీలించి నాణ్యతగా ఉన్నాయా?.లేవా ? అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల భోజనాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి



తెలుసుకున్నారు.విద్యార్థులు తమకు శీతాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని దుప్పట్లు అందజేయాలని కోరారు. చలితీవ్రత దృష్ట్యా తమకు వేడి నీరు అందించాలని విద్యార్థులను కోరారు. తమ వసతిగృహంలో సైన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి, ఉన్నత విద్యకు సహకరించాలని కోరారు. అనంతరం ఆయన వసతిగృహం నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. బీర్ల ఫౌండేషన్ తరపున విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. వసతి గృహము కార్పొరేటర్ స్థాయిలో ఉందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు వైద్యం అందించేందుకు అప్పటికే ఆదేశాలు జారీ చేశారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షల పద్ధతి మార్పులు అమలు చేయొద్దు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రం లో ఈ సంవత్సరం పదవ తరగతిలో పరీక్షలలో కొన్ని మార్పులు చేస్తూ నిర్ణయం చేసింది. ఈ నిర్ణయం పబ్లిక్ పరీక్షలు 90 రోజుల ముందు నిర్ణయించడం వలన విద్యార్థులు తీవ్ర గందరగోళం చెందే అవకాశం ఉందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లావుడియా రాజు, చింతల శివ పేర్కొన్నారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు. ప్రభుత్వం పరీక్షల పద్ధతిలో ఎలాంటి నిర్ణయం తీసుకున్న వచ్చే అకాడమిక్ ఇయర్ నుండి నిర్ణయం తీసుకుంటే విద్యార్థులు ఆ రూపంలోనే ప్రిపేర్ కావడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులను పరీక్షల ముందు ఇలాంటి గందరగోళం సృష్టించకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మార్కులను తీసుకుని వచ్చి జీపీఎస్‌ను రద్దు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు.ఈ మార్పుల వలన విద్యార్థులలో మార్కులలో అసమానతలు పెరిగే అవకాశం ఉంటుందన్నారు.మార్కుల వేటలో విద్యార్థులు పోటీపడి మార్కులు, ర్యాంకుల కోసం ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల చుట్టూ విద్యార్థులు వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. (ఈ విద్యా సంవత్సరం ప్రస్తుతం నడుస్తున్న విధానంలోనే పరీక్షలు నిర్వహించి వచ్చే అకాడమిక్ నుండి పరీక్షావిధానంలో మార్పులు తీసుకుని రావాలని కోరారు.



దైవచింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-చింతపల్లి

దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని గురు స్వామి నవోదయ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అనంతుల జంగయ్యగౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త ఆకుతోట శేఖర్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని కురుమేడ్ ఎక్స్ రోడ్‌లో అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఏలాంటి మానసిక ఒత్తిడి లేకుండా ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకున్నప్పుడే మానసిక ఉల్లాసం కలిగి ఉంటారని వారన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు ఆకుతోట నరసింహ కాంప్లెక్స్ యజమాని, ప్రముఖ వ్యాపారవేత ఆకుతోట శేఖర్ కుటుంబం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి జంగయ్య గౌడ్, ఉప్పు కోటేశ్వర్, గజ్జ అనిల్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చిలుకూరు

మ్యాథ్స్ టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ గొప్పగా ఉన్నదని చిలుకూరు మండలం ఎంఈ ఓ గురవయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థులకు కలిపి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ టాలెంట్ టెస్టులో ఆర్ నితిన్ కుమార్ జడ్పిహెచ్ఎస్ చిలుకూరు ఆర్ రాజేందర్ జెడ్‌పిహెచ్ఎస్ పాలే అన్నారం జి యస్వంత్ జడ్పీహెచ్ఎస్ రామాపురం జి నరేంద్ర జెడ్పిహెచ్ఎస్ చిలుకూరు విద్యార్థులు మండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరచారన్నారు. ఈ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికైనందున జిల్లాస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు జెడ్పి హైస్కూల్ హెచ్ఎం కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ గెలుపొందిన వారికి బహుమతులు

నవతెలంగాణ-చింతలపాలెం

మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ గెలుపొందిన వారికి మండల విద్యాధికారి శ్రీ నారపరాజు శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ గారి జయంతి ఉత్సవాల సందర్భంగా దశరథ మెమోరియల్ సూర్యాపేట వారి సహకారంతో తెలంగాణ గణిత ఫోరం చింతలపాలెం మండలశాఖ ఆధ్వర్యంలో చింతలపాలెం ఎమ్ఆర్సి భవనంలో టిఎమ్ఫ్ రాష్ట్ర నాయకులు బొల్లవరపు శ్రీనివాసాచారి, మండల అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నాగమణి, గణిత ఉపాధ్యాయులు మండల స్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారని, విజేతలైన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విజేతల వివరాలు తెలుగు మీడియం విభాగంలో ప్రథమ బహుమతి: షేక్ సాధియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలపాలెం, ద్వితీయ బహుమతి: హేమ లావణ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తమ్మవరం తృతీయ బహుమతి వీరబాబు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తమ్మవరం. ఇంగ్లీష్ మీడియం విభాగంలో ప్రథమ బహుమతి వసంత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటనర్సింహపురం(దొండపాడు) ద్వితీయ బహుమతి: శైలజ, శ్రీలక్ష్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటనర్సింహపురం(దొండపాడు), తృతీయ బహుమతి కావ్య కేజీబీవి చింతలపాలెం వారు సాధించారన్నారు.

మధ్యాహ్నం భోజనం పరిశీలించిన తహసీల్దార్

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండల కేంద్రంలో బాలికల పాఠశాలను తహసీల్దార్ మామిడి కృష్ణ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం, పరిసరాలను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నం,పప్పు,కూరలు, గుడ్లను పరిశీలించారు.తహసిల్దార్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.మధ్యాహ్నం భోజన పథకంలో నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.విద్యతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత ప్రధాన ఉపాధ్యాయులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

మెప్మా కార్యాలయంలో ఆర్పీల ఆందోళన

నవతెలంగాణ-కోదాదరూరల్

కేజ్జమ్మ చేస్తున్న అక్రమాలపై ఆర్పీలు పట్టణంలోని మెప్మా కార్యాలయంలో శుక్రవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె చేసిన అక్రమాలను చెబుతూ మాట్లాడారు. ఫేక్ సమ భావన సంఘాలను ఏర్పాటు చేసి బ్యాంకులతో కుమ్మక్కయి అనేక లక్షల రూపాయలను కొల్లగొట్టిందని ఆరోపించారు. అంతేకాకుండా కమిషనర్ రామాంజనేయులు అనేకమంది కమిషనర్ల సంతకాలను ఫోర్జరీ చేసి అనేక మందిని మోసం చేసిందని ఆరోపించారు. పట్టణంలోని 21వ వార్డులో ఆశ వర్కర్‌గా పనిచేయాలి కానీ బినామీలను పెట్టి ఉద్యోగం చేస్తూ ఆర్పీగా రావాలి అని రాజకీయ నాయకుల అండదండలతోటి మెప్మాలో పనిచేస్తున్న అధికారులను ఆర్పీగా పెట్టకపోతే కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తానని బెదిరిస్తుందని ఆరోపించారు. సంఘాలపై పెత్తనం చేస్తున్న చింతా కెజ్జమ్మ ఆగడాలను అరికట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు ప్రమీల, పర్వీన్, సత్యకుమారి, నాగమణి, నాగలక్ష్మి, అనిత, లలిత, స్వాతి, చంద్రిక, ఆర్ అనిషా, సైదమ్మ, అఖిల, సాయమ్మ, శిరీష, గుంజరాణి, మహేశ్వరి, ధనలక్ష్మి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



మెప్మా ఉద్యోగులపై ఫేక్ ఎంసీపీలతో నిందలు మోపడం సమంజసం కాదు

యూనియన్ బ్యాంకు సింబల్‌తో ఫేక్ ఎంసిపి చేయించి కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసి ఆ నిందలు మెప్మా ఉద్యోగులపై మోపడం సమంజసం కాదని వివరణ ఆన్లైన్ ఎంసిపి కక్షపూరితంగా మెప్మా ఉద్యోగులను ఇరికించడం తప్పా.. ఈ ఎంసిపికి మెప్మా సిబ్బందికి ఎలాంటి సంబంధం లేదని మెప్మా సిబ్బంది తెలిపారు. ఆమెపై అనేక ఆరోపణలు రాగా తాను ఆశ వర్కర్‌ని అంటూ పత్రికలకు స్టేట్మెంట్లు ఇస్తూ తప్పించుకుంటుంది.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు బొమ్మలరామారం విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని లక్ష్మీ తండ గ్రామానికి చెందిన ధీరావత్ నక్షత్ర జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు రంగారెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బీక్యానాయక్ తెలిపారు.ఈనెల 23 నుంచి 25వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన అండర్ 19 స్కూల్ గేం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా తరపున పాల్గొని జిల్లా ద్వితీయ స్థానం సంపాదించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.డిసెంబర్ మాసంలో ఏడవ తేదీ నుండి హర్యానాలోని బివనిలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి నక్షత్ర మాట్లాడుతూ.. క్రీడల పట్ల ఆసక్తిని పెంచి కబడ్డీక్రీడను నేర్పించి జాతీయ స్థాయికి వెళ్లే విధంగా శిక్షించిన కోచ్ ప్రేమ్‌చంద్ కు ధన్యవాదాలు తెలిపారు.



ఘనంగా మాస కల్యాణం వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో శుక్రవారం ఘనంగా మాస కల్యాణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్‌ఉప్పల రమేష్, ధర్మకర్తలు చంద్రశేఖర్, కందల ప్రవీణ, జిగురు లక్ష్మి నర్సింహా మూర్తి, వీర్లపాటి జయమ్మ, కొత్తూరు వెంకన్న పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను కలిగి ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో గల శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ధనుర్మాస ఉత్సవాల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పీసీసీచీఫ్‌ను కలిసిన మండల కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-దామరచర్ల

హైదరాబాద్‌లోని గాంధీభవనంలో తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను శుక్రవారం మండలానికి చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన్ను ఘనంగా సన్మానించారు. కలిసిన వారిలో కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సందాల సదానందం , తదితరులు ఉన్నారు.

బీజేపీ నాయకుల అరెస్టు

నవతెలంగాణ-మోటకొండూర్

రాష్ట్రంలోని విద్యార్థులు నిత్యం ఎస్సీ,ఎస్టీ,బీసీ, గురుకులాల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై, విద్యార్థుల ఆహార కల్తీ, విద్యార్థుల సౌకర్యాల లేమితో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖర్ని ఖండిస్తూ మాసబ్ ట్యాంక్ దామోదరం సంక్షేమ భవన్ దగ్గర నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా బీజేపీ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేశారు.అరెస్టయిన వారిలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పీసరి తిరుమల్‌రెడ్డి, మండలఅధ్యక్షులు తండ కృష్ణగౌడ్, జిల్లా కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు మల్లఅశోక్, మండల ప్రధానకార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల కోశాధికారి బాల్ద నర్సింహులు, మండల యువమోర్చా అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల సోషల్‌మీడియా కన్వీనర్ శనిగరం ప్రదీప్ ఉన్నారు.

ఆలేరుటౌన్ : రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బిజెపి పార్టీ చేస్తున్న కార్యక్రమాలను అడ్డుకునేందుకు బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తే భయపడి లేదని ఆ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామిగౌడ్, నంద గంగేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని దామోదరం సంక్షేమ భవన్ మాసబ్ ట్యాంక్ వద్ద బీజేపీ తలపెట్టిన ధర్నాను అడ్డుకోవడానికి శుక్రవారం తెల్లవారుజామున ఆలేరు మండలంలోని ఆ పార్టీ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మండల పట్టణ అధ్యక్షులు, పూజారి కుమారస్వామి, నందా గంగేష్ జిల్లా నాయకులు కమిటీ కారికృష్ణ, బందెల సుభాష్, తునికి దశరథ, ఐడియా శ్రీనివాస్, మండల నాయకులు వడ్డేమాన్ నరేందర్, సందీప్, వడ్డేపల్లి కిషన్, ఎగ్గిడి సంపత్ ఉన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సామూహిక నారాయణ వ్రతం

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్‌కేంద్రంలోని శుక్రవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సీతారామాంజనేయ ఆలయ ఆవరణలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామివ్రతం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మోత్కూరు మండల,పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు మహేశ్వరం వెంకటేశ్వర్లు , పోచం భిక్షపతి సహకారంతో పద్మశాలి కులబాంధవులు సతీసమేతంగా విచ్చేసి సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచంకన్నయ్య తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుండు ప్రసాద్, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగుల రాములు నల్ల యాదగిరి, తాటి లక్ష్మణ్, జిల్లా రవీందర్, మంచె గోవర్ధన్, మసురం కృష్ణయ్య, పెండెం రాజారాం, గుర్రం అంబదాస్, జల్ది సోమయ్య, గంజి గోవర్ధన్, పోచం కనకసేన, బొల్లం చంద్రశేఖర్, చిట్టిప్రోలు శంభులింగం, దోర్న గోపయ్య, తవిటి హరినాథ్, మంచె రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా రైతు పండుగ కార్యక్రమం

నవతెలంగాణ-మోత్కూర్

ప్రజా విజయోత్సవాల్లో భాగంగా నాగార్జున రైతు సేవా సహకారసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతు పండుగను ఘనంగా నిర్వహించారు ఈ ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పేలపూడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యానికి క్వింటాలుకు500రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సహకార శాఖల వారి నేతృత్వంలో మహబూబాబాద్‌లో ప్రజా విజయోత్సవసభ రైతుల పండుగ కార్యక్రమంలో పంట రుణాలు పంట రుణమాఫీ ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం డైరెక్టర్ లక్ష్మయ్య, అవిలుమల్లు, బయ్యని రాజేశ్వర్,పేలపూడి మధు, మల్లిపెద్దిమల్లారెడ్డి, సంఘం కార్యదర్శి వేరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ రైతులను కొనసాగించాలని వినతి

నవతెలంగాణ-పెద్దవూర

ఆదర్శరైతుల వ్యవస్థను తిరిగి కొనసాగించాలనినాగార్జునసాగర్ నియోజవర్గ ఆదర్శ రైతులుమాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డికి శుక్రవారం వారి నివాసం లో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మ్లాడుతూ .కాంగ్రెస్ అధికారం లోకి రాగానే ఆదర్శ రైతుల వ్యవస్థను తిరిగి కొనసాగిస్తామని ఎన్నికల మేనిఫెస్టో లో పొందపరిచారని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఛైర్మెన్ కోదండరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆదర్శ రైతులను మళ్ల తీసుకుంటున్నామని చెప్పారని తెలిపారు. ఎలాంటి ప్రక్షాళన లేకుండా గతంలో పనిచేసిన ప్రతిఒక్కర్నీ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొట్టె రమేష్, వెంకటయ్య, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16 ఏండ్లలోపు పిల్లలందరికి సోషల్ మీడియాని నిషేధించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 సంవత్సరాల లోపు పిల్లలందరికి సోషల్ మీడియాను నిషేధిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఇది చాలా గొప్ప విషయం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హర్షం వ్యక్తం చేశారు. నేటి తరం పిల్లలు పుస్తకాలను పక్కన పెట్టి సోషల్ మీడియాకు అడిక్ట్ అయి మంచి భవిష్యత్తును చేజార్చుకుంటున్నారని, ఆస్ట్రేలియా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని మన దేశం కూడా ఆదర్శంగా తీసుకోవాలని లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సోషల్ మీడియా ప్రభావం విద్యార్థుల పైన పడి తీవ్ర దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

జనాభా దామాషా ప్రకారం బీసీలకు 60 శాతం పదవులు కేటాయించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

కాంగ్రెస్ పార్టీ పదవుల్లో, నామినేటెడ్ పోస్టులలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు 60 శాతం పదవులు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్ శుక్రవారం గాంధీభవన్లో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీడయ్యయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పదవులలో, నామినేటెడ్ పోస్టులను రెండు శాతం ఉన్నటువంటి రెడ్లకు అత్యధిక పదవులు ఇస్తూ 60 శాతం ఉన్నటువంటి బీసీలకు కనీసం 10 శాతం పదవులు కూడా ఇవ్వక పోవడం సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా త్వరలో విస్తరణ జరగనున్న రాష్ట్ర మంత్రివర్గంలో బీసీలకు కనీసం నాలుగు మంత్రిత్వ శాఖలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా స్టార్ క్యాంపెయిన్ ఛైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్, వినయ్ కుమార్, విష్ణు గౌడ్, కళ్యాణ్, మధు, విక్రమ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



డ్రగ్స్ తయారీ నిందితుడు భానుప్రసాస్ అరెస్ట్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

డ్రగ్స్ తయారీ చేస్తున్న నిందితుడు భానుప్రసాద్‌ను అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద కందుకూరు గ్రావ నికి చెందిన మచ్చ భాను ప్రసాద్ తన జుపిటర్ వెహికల్ లో పెద్ద కందుకూరు నుంచి యాదగిరి గుట్ట వైపు రామాజీపేట శివారులో మత్తు పదార్థాలు తీసుకెళ్తున్నాడు. పక్కా సమాచారంతో పోలీసులు పెద్ద కందుకూరు రోడ్‌లో ఆపి తనిఖీ చేశారు. అతని వద్ద ఒక కిలో నిషేధిత మెఫిడ్రిన్, 400 గ్రాముల ఆల్ప్రోజోలమ్ అనే నిషేధిత మత్తుపదార్థాలు స్వాధీనం చేసుకున్నారు.



కార్మికుల వేతన బిల్లులు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-చిట్యాల

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం,గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిట్యాల మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పది వేల రూపాయలు వేతనం ఇవ్వాలని కోరారు. అనంతరం ఎల్‌డీపీ వరలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శి లు ఆవుల అనసూయ, మేడి హంస, నాయకులు నోముల విజయ, గోలి అరుణ, జోగు పార్వతమ్మ,చేగూరి కవిత, మేడి శ్రీ లత, కళమ్మ,పుష్పలత, అండాలు, శోభ తదితరులు పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓకు వినతి

నవతెలంగాణ-కట్టంగూర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ అంబటి అంజయ్య కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు మాట్లాడారు. కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన గౌరవ వేతనం 10వేల రూపాయలు ఇవ్వాలని, గుడ్లకు ప్రత్యేక బడ్జెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం అందించిన వారిలో యూనియన్ మండల అధ్యక్షులు మాచర్ల యాదమ్మ, ప్రధాన కార్యదర్శి కొప్పు మంగమ్మ, కార్మికులు మంగమ్మ, నాగమ్మ, కళమ్మ ,మైసమ్మ లక్ష్మమ్మ, యాదమ్మ విజయమ్మ ఉన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-తిరుమలగిరి

డిసెంబర్ 22న జరగబోయే శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా తిరుమలగిరి మండలం జలాలపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో రెసిడెన్షియల్ స్కూల్స్ విభాగంలో మోడల్ స్కూల్ (అనంతారం)లోని పదవ తరగతికి చెందిన విద్యార్థులు సౌమ్య బాయ్ ప్రథమ బహుమతిని, నందుకుమార్ ద్వితీయ బహుమతిని గెలుచుకొని సత్తా చాటారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్, గణిత ఉపాధ్యాయులు క్రాంతి కిరణ్ మరియు సురేష్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

అంతర్జాతీయ బౌద్ధ సదస్సులో ఆకట్టుకున్న బుద్ధవనంపై ప్రసంగం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

చెన్నైలోని సెయింట్ థామస్ మౌంట్‌లో నిర్వహించిన అంతర్జాతీయ బౌద్ధ సదస్సులో తెలంగాణ ప్రభుత్వం, నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం ప్రాజెక్టుపై చేసిన పరవ్‌పాయింట్ ప్రజంటేషను సబికులను ఆకట్టుకొందని, బుద్ధవనం ప్రాజెక్టు బుద్ధిస్ట్ ఎక్స్‌పర్ట్ కన్సల్టెంట్, డా ఈమని శివనాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు .ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ ఆఫ్ ఎంగేజ్డ్ బుద్ధిస్ట్ నెట్‌వర్క్, తమిళ్ బుద్ధిస్ట్ సొసైటీ 'బుద్ధిస్ట్ హెరిటేజ్ టు వర్ల్డ్ ఇంక్లూజివ్ సొసైటీస్' అన్న అంశంపై నిర్వహించిన 21వ ద్వైవార్షిక సమావేశంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై, బుద్ధవనం ప్రత్యేకతలపై ప్రసంగించారు. ఆ ప్రసంగంలో నాగార్జునకొండ చరిత్ర, ఆచార్య నాగార్జునుని రచనలు, తెలంగాణాలో బౌద్ధ ధర్మవ్యాప్తి, స్థావరాలపై వివరించారు. శ్రీలంక, మయన్మార్, థాయ్‌లాండ్, కొరియా, జపాన్ నుంచి సదస్సుకు హాజరైన బౌద్ధ భిక్షువులు, భిక్షుణీలు, బుద్ధవనాన్ని సందర్శించటానికి ఆసక్తి చూపారని, వారందరికీ బుద్ధవనం బ్రోచర్లను బహూకరించినట్లు శివనాగిరెడ్డి చెప్పారు. తరువాత నిర్వాహకుల తరఫున గౌతమ్‌ప్రభు, విజయన్, బుద్ధవనంపై ప్రసంగకర్త, బౌద్ధ పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో, డా. ఈమని శివనాగిరెడ్డిని బౌద్ధ సంప్రదాయంలో సత్కరించారు.

సాగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్షా దివస్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని అమవీరుల స్థూపం వద్ద నందికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రమేష్ జి మాట్లాడుతూ నవంబర్ 29 ,2009 సంవత్సరంలో కెసిఆర్ ఆమరణ దీక్ష కూర్చున్న రోజు కాబట్టి తెలంగాణ వ్యాప్తంగా బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం దీక్షా దివస్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని దాంట్లో భాగంగానే పైలాన్ కాలనీ అమరవీరుల స్తూపం వద్ద స్థానిక బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు .రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం రావడం ఖాయమని అన్నారు. కేసీఆర్ ఎప్పుడు ముఖ్యమంత్రి అవుతాడో అని తెలంగాణ ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో కందగట్ల వీరయ్య ,రిటైర్డ్ టీఎన్జీవో అధ్యక్షులు దేశ్యా నాయక్ ,మూడవత్ లక్ష్మణ్ నాయక్, సల్లోజు శేఖరా చారి, కాంపల్లి రామస్వామి ,పల్లవోల శ్రీనివాసు, గాజుల రాము ,వేమవరం రాములు ,మక్కల ఏసు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రైతు పండుగ ఉత్సవాలు

నవతెలంగాణ-చండూరు

రాష్ట్ర ప్రభుత్వం 28నుండి 30వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు పండుగ ఉత్సవాలు జరుగుతున్నట్లు ఎఫ్ఎస్‌సిఎస్ ఛైర్మన్ , ఎన్డీసీసిబి డైరెక్టర్ కోడి సుష్మా వెంకన్న తెలిపారు. రైతు పండుగ మహాసభ స్థలం అమిస్తాపూర్ జిల్లామహబూబ్ నగర్ లో రైతులు అందరు స్వచ్ఛందంగా పాల్గొనాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం రైతు సేవ సహకార సంఘం బ్యాంకు వద్ద ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రైతు రుణమాఫీ సంఘంలో 280 మంది అర్హులైన రైతులకు గాను రూపాయలు ఒక కోటి తొంభై లక్షలు రుణమాఫీ అయింది అన్నారు. మిగతా వారికి వ్యవసాయ అధికారులు చేసిన కుటుంబ నిర్ధారణలో 2 లక్షలకు పైబడి ఉన్న రుణాలను త్వరలో ప్రకటించే అవకాశం ఉందన్నారు. రైతులకు వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు, విత్తనాలు సంఘం లో ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఎఫ్ఎస్‌సిఎస్ చండూరు ఉపాధ్యక్షుడు, పాలకవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూరలో ఘనంగా రైతు పండుగ

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండల కేంద్రం లోని ప్రాథమిక వ్యవసాయ కేంద్రం లో శుక్రవారం రైతు పండుగను పీఏసీఎస్ ఛైర్మెన్ గుంటుక వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన ఏడాది పాలనలో వ్యవసాయ రంగానికి అధిక మొత్తం నిధులు కేటాయించిందని తెలిపారు. రైతులకు ఓకే సారీ 2 లక్షల వరకు రుణ మాఫీ చేసిందని అన్నారు. అలాగే సన్నదాన్యానికి గతం లో ఏ ప్రభుత్వం ఇవ్వని క్వింటాకు 500 రూపాయలు బోనస్ కూడా ఇస్తుందని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీఈఓ వదిరెడ్డి వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు రమావత్ చీనా, రమావత్ మంగ్త, నల్లమెట్టి చెన్న కేశవులు, రైతులు పాల్గొన్నారు.

కేసీఆర్ దీక్ష చేస్తేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కేసీఆర్ దీక్ష చేస్తేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని బీఆర్ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు.యాదాద్రి జిల్లా భువనగిరి పట్టణంలో శుక్రవారం చేపట్టిన దీక్షా దివస్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు.కేసీఆర్ నవంబర్ 29,2009 దీక్ష దివస్, దివస్ అంటే రోజు ఆ రోజు నుండి కేసీఆర్ దీక్ష చేస్తేనే తెలంగాణ రాష్ట్ర వచ్చిందన్నారు. అలాంటి వ్యక్తిని మనం కడుపులో పెట్టుకొని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీదా ఉందని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవ్వరికీ భయపడొద్దు ధైర్యంగా ఉండాలన్నారు.రానున్న కాలంలో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిరస్కరిస్తారు వచ్చే ఎన్నికల్లో మన పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు కుతాడి సురేష్, వల్లపు విజయ్, గాజుల నవీన్, మనోహర్ పాల్గొన్నారు



ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష కు చివరి అవకాశంను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -పెద్దవూర

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు 2024-25 ఓపెన్ టెన్త్, మరియు ఇంటర్ ప్రవేశాల కోసం డిసెంబర్ 11వరకు ప్రవేశాలు పొందవచ్చని వెల్మ గూడెం జెడ్పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ఓపెన్ ఇంటర్ కోఆర్డినేటర్ చీదెళ్ల శ్రీనివాస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ గువ్వా హిమవంత రెడ్డి తెలిపారు. శుక్రవారం నవతెలంగాణ తో మాట్లాడారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యాసకులు డిసెంబర్ 2 నుంచి 11 లోపు ప్రవేశాలు పొందవచ్చున్నారు. ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తిచేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఉన్నత చదువులు, ఉన్నత ఉద్యోగాలు పొందేందుకు అభ్యాసకులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రవేశాలకు ఇదే చివరి అవకాశమని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం అసిస్టెంట్ కోఆర్డినేటర్ గువ్వ హిమవంత రెడ్డిను సంప్రదించాలని ఆయన కోరారు.

స్వాములకు అన్నదానం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

స్వాములకు అన్నదానం చేయడం అభినందనీయమని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బుర్రా సుధారాణి పుల్లారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లో గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలం సన్నిధానం లో అన్నదాన కార్యక్రమాన్ని అన్నదాతగా వ్యవహరించి వారు ప్రారంభించారు. గత పది సంవత్సరాలుగా స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం హర్షించదగిన విషయమని నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడుని అభినందించారు. నిర్వాహకులు మాట్లాడుతూ సుమారు 600 పైగా స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్రా పుల్లారెడ్డి పాల్గొన్నారు.

రైతు పండుగ విజయోత్సవాలు

నవతెలంగాణ-శాలిగౌరారం

ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా పిఎసిఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి రి నేతృత్వంలో రైతు పండుగను శుక్రవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతు రుణమాఫీ సంఘంలో అర్హులైన రైతులకు 180మంది గాను రూపాయలు ఒక కోటి 9,88,146 రుణమాఫీ అయ్యిందని తెలిపారు. నేడు మహబూబ్‌నగర్‌లో జరిగే సభకు రైతులు అందరూ స్వచ్ఛందంగా పాల్గొనాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి మరియు డైరెక్టర్లుమార్కెట్ సెక్రెటరీ చీనా నాయక్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు సంఘ సిబ్బంది యారాల పద్మ కర్నాటి శంకర్, నిమ్మల నరేష్ ,సుమన్ జయరాజు , జోగు శ్రీనివాస్ , భూపతి యాదగిరి,నిర్మల, వీణ మరియు రైతులు గోదాసు భద్రయ్య, కొనెడ్డి వేణు గోపాల్ రెడ్డి, బండారు లింగయ్య , నరేష్ , శ్రీనివాస్ , శేఖర్ పాల్గొన్నారు.

చిట్యాల : రాష్ట్ర ప్రభుత్వం పిలుపు మేరకు రైతుల పండుగ ఉత్సవాలలో భాగంగా మన పండుగ-తెలంగాణ పండుగ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని పీఏసీఎస్ కేంద్రం లో సంబరాలు నిర్వహించారు. వ్యవసాయం సాగుకు 243 మందికి రైతులు తీసుకున్న రుణాలను ప్రభుత్వం నుండి రైతులకు 1 కోటి 30లక్షల 81వేయి 316ల రుణమాఫీ జరిగింది. వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసిందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించగా పీఏసీఎస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 442 మంది రైతుల ద్వారా 31599.20 క్వింటాళ్ళ ధాన్యాన్ని కొనుగోలు చేసి, 6167296 రూపాయల ను 412మందికి రైతులకు చెల్లించామని తెలిపారు.

ప్రవీణ్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు సరైంది కాదు

నవతెలంగాణ-గరిడేపల్లి

డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మానవతారాయ్‌కు నైతికతలేదని బీఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఒక గొప్ప ఆలోచన కలిగిన నాయకుడిని, గతంలో సెక్రటరీగా ఉన్నప్పుడు గురుకుల పాఠశాలలను ప్రపంచంలోనే ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని తెలిపారు. అలాంటి ప్రవీణ్ కుమార్‌ను విమర్శించే ముందు నాయకులు ఒక్కసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ విద్యార్థి నాయకులు పల్లెపంగు నాగరాజు, షేక్ ఇంతియాజ్ పాల్గొన్నారు.

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మత్స్య సంపద శ్రామికశక్తి కార్మికులకు లబ్ధి చేకూర్చేందుకు కేంద్రం ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిమ్మాపూర్ ప్రెసిడెంట్ జె.రమేశ్ కోరారు.శుక్రవారం ఆయన సొసైటీ సభ్యులతో కలిసి నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫామ్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆర్థిక పరిస్థితిని పెంచేందుకు కేంద్రం ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని, మత్స్య రంగ అభివృద్ధి కోసం కేంద్రం నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్ఎఫ్‌డీపీ పథకం కింద సొసైటీ రిజిస్ట్రేషన్ లేదా వ్యక్తిగత రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని, ఆధార్‌కార్డు జిరాక్స్, మొబైల్ ఆధార్ లింకు చేయాలని, బ్యాంక్, పాస్‌బుక్‌జిరాక్స్ తీసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమీపంలోని సీఎస్ సి కేంద్రాలను కోరారు.

నేడు రైతు పండుగ సంబరాలు: ఏఓ

నవతెలంగాణ-మునగాల

మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండుగ సంబరాలను నేడు (శనివారం) మునగాల రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి బుంగ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంబురాల్లో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి రైతులు అధిక సం ఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానంలో బీసీ గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్‌లో మహాత్మ జ్యోతిబాపూలే బిసి గురుకులానికి చెందిన విద్యార్థులు మండల స్థాయిలో (రెసిడెన్షియల్ విభాగంలో) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యారు. పదవ తరగతి విద్యార్థులైన దండిగా యశ్వంత్ ప్రథమ స్థానంలో, ఎల్.వేణు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జెల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో కూడా మంచి ఫలితాలతో రాణించి పాఠశాలకు మంచి పేరు, గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లాస్థాయి మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు ఫహీం, కిరణ్ భిక్షం అభినందించారు.

విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండల పరిధిలోని శుక్రవారం గణితం టాలెంట్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షను మండల పరిధిలోని అన్ని రకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో విజేతలుగా తెలుగు మీడియంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగడ్డ విద్యార్థులు సిహెచ్ శ్రావ్య ప్రథమస్థానం మరియు కే. సందీప్ ద్వితీయ స్థానం సాధించారు. మూడో స్థానంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీ ఎన్. పద్మ నిలిచారు. ఇంగ్లీష్ మీడియంలో గురుకుల విద్యార్థి వరుణ్‌తేజ్ మొదటి స్థానంలో మరియు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థి మౌనిక రెండవ స్థానంలో నిలిచారు. మూడోస్థానంలో గురుకుల విద్యార్థి జాన్ కోటేష్ నిలిచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి బి. సైదానాయక్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకుంటే సులభంగా విజయాలు సాధించవచ్చునని తెలిపారు. అనంతరం వీరిని మెమెంటో, ప్రశంసాపత్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్యం నుండే గణితం పట్ల విద్యార్థులు పట్టు సాధించాలి

నవతెలంగాణ-కోదాడ టౌన్

బాల్యం నుండే విద్యార్థులు గణితం పట్ల పట్టు సాధించాలని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అన్నారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు నిర్వహించిన మండల స్థాయి గణితం టాలెంట్ టెస్ట్ ను ప్రారంభించి అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. మ్యాథ్స్,సైన్సు పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ఎన్నో పరీక్షలను, వైజ్ఞానిక ప్రదర్శనలను నిర్వహిస్తుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు గమనించి అన్నింటిలోనూ పాల్గొని ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఇటువంటి ప్రతిభ పోటీ పరీక్షలు విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఈ సందర్భంగా గణిత శాస్త్ర ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల గణితం ఫోరమ్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి జీవని సీనియర్ గణిత ఉపాధ్యాయులు ధన మూర్తి, పాండురంగ చారి, ఖాజా మీయా, శ్రీనివాసరావు, శైలజ, మోతిలాల్, రామ్మోహన్ రావు, గణిత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కోదాడ మండల స్థాయిలో ఇంగ్లీష్ మీడియం విభాగంలో హనుమంతరావు, జడ్.పి.హెచ్.ఎస్ కూచిపూడి ప్రథమ స్థానం, సిద్ధికా భాను జడ్పీహెచ్ఎస్ బాలికల కోదాడ ద్వితీయ స్థానం, వెంకటేష్ జడ్.పి.హెచ్.ఎస్ గుడిబండ తృతీయ స్థానం, తెలుగు మీడియం విభాగంలో ఫౌజియ జడ్.పి.హెచ్.ఎస్ ద్వారకుంట ప్రథమ, రాధా శ్రీ జడ్పిహెచ్ఎస్ టీవీ పాలెం ద్వితీయ, చరణ్ జడ్పీహెచ్ఎస్ బాలాజీ నగర్ తృతీయ స్థానంలో నిలిచారు.

దాతల సహకారం అభినందనీయం

నవతెలంగాణ -పెద్దవూర

దాతల సహకారం అభినందనీయమని గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చిదెళ్ళ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండలంలోని వెల్మ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కబడ్డీ దుస్తువులను విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు.గ్రామానికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ మద్దురి విజేందర్ కుమారుడు కార్తిక్ జన్మదినం సందర్భంగా క్రీడా దుస్తువులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.అనంతరం దాతను సన్మానించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మీ సురేందర్, గ్రామ మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్ యాదవ్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, వసంత కుమార్, హిమవంత రెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, రామాంజి రెడ్డి, సమత, శకుంతల,వెంకయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు నిమ్మల లెనిన్ బాబు, అయోషా, గ్రామస్తులు అనిల్, శివ, అమరేందర్, రమణయ్య,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు గంధం ఊరేగింపులో ..డీఎస్పీ

నవతెలంగాణ-అర్వపల్లి



హిందూ ముస్లింలకు ఐక్యతకు పేరు కాంచన: సూర్యాపేట జిల్లా మండలం అర్వపల్లి, జాజిరెడ్డి గూడెం శివారులోని హజ్రత్ సయ్యద్ ఖాజా నసీరుద్దీన్ బాబా సందల్ ఉత్సవాలు శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పోలీస్ స్టేషన్లో గంధానికి ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్టేషన్ లో జెండాను గద్దెపై ప్రతిష్ఠించారు. ఈ ఉర్సు ఉత్సవాల్లో ప్రధాన ఘట్టం అయిన గంధం ఊరేగింపును అర్వపల్లి పోలీస్ స్టేషన్ నుండి దర్గా వరకు సుమారు 3 కి.మీ. దూరం వరకు ఊరేగింపుగా మోసుకొచ్చి బాబాకు సమర్పించడంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం అవుతాయి.

అర్వపల్లి పోలీస్ స్టేషన్ నుండి గంధమును జిల్లా డిఎస్పి .రవి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దరూరి యోగానందా చార్యులు,సీఐ రఘువీర్ రెడ్డి, వక్ఫ్ బోర్డు ఇన్ స్పెక్టర్ మహమూద్ గంధంను ఊరేగింపుగా తీసుకెళ్ళి దర్గాకు చేర్చారు. ఈ ఉత్సవాలకు భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా డీఎస్పీ రవి ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు, 12మంది ఎస్సైలు,60 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఆకట్టుకున్న ఫకీర్ల విన్యాసం: గంధం ఊరేగింపు కార్యక్రమంలో ఫకీర్ల విన్యాసాలు భక్తులను, వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, మొరిశెట్టి ఉపేందర్, గుడిపెల్లి మధుకర్ రెడ్డి, నర్సింగ వెంకటేశ్వర్లు గౌడ్, శిగ నసీర్, అలీ, మహ్మద్ అబ్దుల్ హుస్సేన్,మున్నా,హబీబ్,కోమటి సోమయ్య పాల్గొన్నారు.

నూతన వధూవరులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

నవ తెలంగాణ- సూర్యాపేట రూరల్

సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు జక్కలి గోపి సోదరి అశ్విని వివాహం నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం బుగ్గబావి గూడెం గ్రామానికి చెందిన కడారి మధు తో గురువారం వివాహం జరిగింది. నూతన వధూవరులను పిల్లలమర్రిలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ శుక్రవారం ఆశీర్వదించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నరసింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ జీడి బిక్షం, నాయకులు కల్లెట్లపల్లి శోభన్ బాబు, బంగారి శ్రీనివాస్, రాపర్తి మహేష్, పూర్ణయ్య, దాసరి శంకర్ తదితరులు ఉన్నారు.